నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

Thursday 15-8-2024 Pages : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 114 Rs 6.00


## No Action On Corrupt Official In 'Medical' Department Episode-1












# Instead Of Taking Action Silently Evaded That Official

## •Who escaped Gadala Srinivas when CM is in foreign tour?









GOVERNMENT OF TELANGANA

ABSTRACT

HEALTH, MEDICAL & FAMILY WELFARE (B) DEPARTMENT

ORDER:

NOTIFICATION

BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR



## S.K. Prasanna exposed the corruption of Gadala Srinivas

### In previous entire Congress leaders targeted 'Gadala' against his corruption.



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

HYDERABAD,NETIDHATHRI :

There are so many allegations on a higher official in medical department who spoiled entire system. His name is 'Gadala Srinivas'. While he was working in the department, there were allegations on him about misappropriation of funds in large sums. The most employees of this medical department made strong allegations on him about misappropriating the funds received from Central Government. Some of them submitted their reports with proper proofs to then Government but no action had been initiated on him by then rulers who were in power. They had continued their indifferent attitude against the allegations came on him and began to give preference to him in the department. The preference was such a strong that, political bosses never bothered the complaints received against him. Some of the employees belong to this department explained in detail how his fraudulent activities are being continued but the political leaders never cared them. They have some hopes on this present Government under the leadership of Revanth Reddy may initiate action against Gadala Srinivas. Unfortunately till now there are no signs of actions since eight months already finished for this new government came into power. After the new government formation, some people submitted their allegation reports against Gadala Srinivas to Minister Rajanarasimha. Till now there are no signs of action on these complaints, which made gradually losing hopes which they expected at-least an enquiry might initiate by the government. S.Prasanna is one among such employees of this department who had submitted a detailed report on Gadala Srinivas fraudulent activities. She also mentioned his mischievous nature when worked in Kottagudem. At one stage she distributed pamphlets against his corruption practices and was able to prevent his entry into politics. She acted as a responsible employee with her affection on this medical department which all of her efforts till now left in vain with the indifferent attitude of the government. Now she explained in detail on the activities of Gadala Srinivas to 'Neti Dhatri'. In previous she wrote letters to the government demanding to initiate an action against him by ordering CBI enquiry on his activities. She alleged that he got promotions, transfers and deputations in illegal manner and accumulated lot of wealth. Especially at the time of covid-19 crores of funds received from the government were misappropriated by him, she has shown the proofs for such allegations she made.

When Revanth Reddy was in opposition has made allegations against him. With this everybody expected that there will be definitely stern action against him under this new government tenure. Unfortunately at present total situation took twists and turns and finally the news regarding his voluntary retirement created storm in the department. Really this news made the employees to fell in deep astonishment. Everybody has been discussing that how this has had happened? If this news known to Chief Minister Revanth Reddy or not is also became a point of discussion among the employees. Especially when he has gone on foreign tour this voluntary retirement news spread like wild fire. If this happened without knowledge of Revanth then who is responsible for this? Is the big question to be raised? Suppose if this happened with the knowledge of the Chief Minister, it can be felt that government gave him clean chit. That means the exoneration given by the government that the allegations made likely to be flawed. Here one key point is that, how this decision of giving voluntary retirement is made in such a hurried manner? The new government has shown interest on taking actions against those indulged in fraudulent activities in irrigation and electricity department. Then why it is reluctant to concentrate on medical and health department especially on Gadala Srinivas who has been facing lot of allegations? This is the main issue of discussion inside the department. During the previous government tenure everybody knows well about the excessive action of Gadala Srinivas. Whenever he happened to visti KCR, he used to fell on his feet.

•What is the reason behind in evading him?
•S.K. Prasanna exposed the corruption of Gadala Srinivas
•During Covid-19 'Gadala' faced number of allegations
•It seems no action on 'Gadala' for his fraudulent activities
•Even Revanth Reddy also made allegations on him
•Now there is total twist in entire scene
•Congress leaders now stand behind him
•Sent him with voluntary retirement
•Is there no action on his illegal earnings?
•Those who are waged relentless fighting against 'Gadala' now left in vain.
•Those complaints exposed the corruption of 'Gadala' goes to dust bin?
•All rulers are same in protecting the corrupted people
•Hundreds of crores worth fraud allegations are there against Gadala srinivas
•It seems there will be no inquiry on his corruption and illegal practices
•Now political 'Red Carpet' spread over for him
•Who will expose corruption of Gadala Srinivas?
•Who get benefited by protecting Gadala?
•In politics corrupted people will have blessings of top leaders
•Ultimately people are the losers
•Now the assurances given by Revant  left without any action
•This is nothing but protecting the fraudulent people

Gadala Srinivas intentionally spread the news that he will be going to get the BRS ticket for Kottagudem constituency. At that time he used to visit Pragati Bhavan frequently to get complacent of KCR. With such attitude he not only spoiled the medical department but also accumulated antagonism of fellow employees. There are allegations that at that time he tried his level best to get voluntary retirement. Then his goal was to elect as MLC but fortune had not favoured him. After some time he got another opportunity in the form of Vanama Venkateswar Rao. With the affect of his son, it was clear that there was no chance for Vanama to get the party ticket. When Gadala Srinivas confirmed this news, he kept aside his duties and totally concentrated on getting the Kottagudem ticket from BRS. At the same time he himself spread the news of getting the ticket.

He used to perform pujas in various temples in Kottagudem. With the confidence of getting the BRS ticket, he began to visit all the prayer centres of different religions. At one time he said that with the grace of Jesus Christ, Corona left our country, while speaking in a Church.  Like that he wants to get the support of Christians, Muslims and Hindus. Then he established one organisation in the name of 'Gadala Foundation' and tried to attract the youth of Kottagudem. In this course he collected the names and phone numbers of youth. Like that he used to spend his illegally earned money. Even then also fortune had not knocked the door of Gadala Srinivas. He didn't get the BRS ticket. Immediately after new government formed under the leadership of Revanth Reddy, he tried to become close to Congress party but it is learnt that Chief Minister kept him in distance. In previous elections he tried for Parliament ticket where his efforts remain unfruitful. When everybody concluded that present government won't allow him to become close and it is definite that an inquiry will be initiated against him. Unfortunately all of a sudden the voluntary retirement news spread like storm which left everybody in deep dilemma. When BRS was in power, 'Gadala' used to prise KCR like god. With the blessings of KCR he became DH. With the huge accumulated amount that earned through corruption practices, he wanted to make his political entry. An average government employee could not accumulate wealth worth of hundreds of crores even indulging in corrupt practices. It is unfortunate that the political parties to entertain such corrupt people which may create bad reputation among the people. Especially it is not good on this present government to allow voluntary retirement for this Gadala Srinivas. If it is true wrong signals will spread among the people. Now S.K. Prasnanna demanding the Government to cancel the voluntary retirement and order for CBI inquiry on Gadala Srinivas.

నేటిధాత్రి ®
నిష్పక్షపాత వార్తల నిజరూపం
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

గురువారం 15-08-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 115 రూ॥ 6.00




















చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

ఈ కలెక్షన్ (కింగ్) సింగ్ పై..
పై అధికారులకు "సామాజిక కార్యకర్తలు" ఎన్ని పీర్యాదులు ఇచ్చిన ఇప్పటివరకు చర్యలు లేవు



"సింగ్" కనుసన్నల్లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు

# కలెక్షన్ కింగ్ టిపిఓ సింగ్!

## మణికొండ సర్కిల్ లో నిర్మాణాలపై నజర్



ఎవరు ఈ "సింగ్"
త్వరలో..ఎపిసోడ్ –2



## వచ్చి ఆరు నెలలు...సంపాదన కోట్లకు కోట్లు.

- జిహెచ్ఎంసిలో సింగ్‌ను అడిగేవారు లేరు.
- డిసి కన్నా టిపిఓ పవర్ పుల్.

- 15 మంది ప్రైవేటు సైన్యం.
- రోజుకో కాలనీ మీద దృష్టి.
- నిర్మాణాలకున్న అనుమతుల తనిఖీ.
- లక్షలు వసూలు...లేకుంటే హెచ్చరికలు.
- కూల్చేస్తామని బెదిరింపులు...
- భయపడి లక్షలు సమర్పించుకుంటున్న బాధితులు.
- సింగ్ అరాచకాలకు అడ్డూ అదుపు లేదు.
- పై అధికారులకు వాటాలు...అందరి నోళ్లకు తాళాలు.

హైదరాబాద్,నేటిధాత్రి:

ఉద్యోగం వెలగబెట్టడం అంటే ప్రజలకు సేవ చేయడం అనే విషయాన్ని కొలువు చేస్తున్న వారు రాను రాను మర్చిపోతున్నారు. ఓ వైపు వేతన జీవులం...అని చెప్పుకుంటూ ప్రభుత్వం నుంచి కొట్లాడి మరీ హక్కులు సాధించు కుంటున్నారు. మరో వైపు ప్రజలను పీడించడమే పనిగా పెట్టుకొని కొంతమంది లంచాలకు మరిగిన ఉద్యోగులు కోట్లు సంపాదించు కుంటున్నారు. అలాంటి అవినీతి పరులలో సంతోష్ సింగ్ ఒకరు. మణికొండ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారి. మణికొండ సర్కిల్ పరిధిలో కొత్తగా నిర్మాణాలు చేపట్టిన, చేపట్టాలనుకునే వారికి సంతోషం లేకుండా చేస్తాడు. సంతోషం అన్న సందర్భం జీవితం లో కనిపించనంత వేధిస్తాడు. వారి నుంచి లక్షలు వసూలు చేసి జేబులు నింపుకుంటాడు. ఇప్పుడు జిహెచ్ఎంసి పరిధిలో ఎవరు మాట్లాడు కున్నా ఒకటే మాట...ఎవరు చర్చించుకున్నా ఒకటే ముచ్చట.. ఆ సింగ్ కలెక్షన్ కింగ్...కరెప్టెడ్ సింగ్! ఈ మాటలు, ఈ ఆరోపణలు ఇప్పటివి కాదు. ఎప్పటి నుంచో వున్నవే... ఇప్పటికే ఓసారి ఈ కలెక్షన్ సింగ్ సస్పెండ్ కూడా అయ్యారు. మళ్ళీ కొలువులో చేరాడు. అయినా భయం లేదు. ఎందుకంటే జీవితం గొర్రెబెత్తెడు. అది ఆ సింగ్ దృష్టిలో మాత్రమే. లక్షకుపైగా వచ్చే జీతం సదరు కింగ్ దృష్టిలో చిన్న అమౌంట్. కలెక్షన్ సింగ్ నెల జీతం అతను రోజు సంపాదనలో పది పైసలు కూడా చేయదని మణికొండ సర్కిల్ లో ఎవరిని కదించినా చెబుతారు. నిత్య సంతర్పణలు జేబుకు చేరుకోకుండా ఇంటికి చేరరు అని చెబుతుంటారు. సంపాదనలో అతని రూటే వేరు. ఒక ఉన్నతోద్యోగి అక్రమ సంపాదన ఇలా కూడా చేయొచ్చా! అని తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే. పని కోసం ఎవరైనా కార్యాలయం కోసం వెళ్తే వచ్చే లంచపు సంపాదన గురించి వింటుంటాం. కానీ మణికొండ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారి సింగ్ మాత్రం ఎవరు ఎలాంటి నిర్మాణం చేసుకున్నా సరే..అన్ని రకాల అనుమతులున్నా సరే వాళ్లే వచ్చి అడిగినంత అది కూడా లక్షల్లో సమర్పించుకోవాల్సిందే...లేకుంటే బుల్డోజర్ వచ్చేసినట్లే అన్నంతగా భయపెట్టించేస్తాడు. ఈ విషయం ఒక్కరు కాదు, ఎంతో మంది బహిరంగంగానే అంటున్న మాట. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. సింగ్ మీద ఎన్ని ఆరోపణలున్నా పట్టించుకున్న వారు లేరు. ఎన్ని ఫిర్యాదులు అందినా చర్యలు తీసుకునే వారు లేరు.

### సహజంగా ఏ ఉద్యోగైనా ఏదైనా పని చేసిపెడితే నాకెంతిస్తావని అడుగుతాడు.

బేరాలాడుతుంటాడు. అంతో ఇంతో లంచం తీసుకుంటాడు. ఒకప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు ఏదైనా పని పూర్తికాగానే పార్టీలు అడిగేవారు. చాయ్‌కైనా డబ్బులు ఇవ్వవా? అడిగి పావలో...పరకో తీసుకునేవారు. కాకపోతే భయంతో పని చేసేవారు. పనుల కోసం వచ్చే ప్రజలకు అందుబాటులో వుండేవారు. ప్రజల సమస్యలు వినేవారు. కాలం మారింది. ప్రభుత్వ కార్యాలయాల మెట్లు ఎక్కాలంటేనే సామాన్యులు గడగడలాడాల్సి వస్తోంది. అధికారుల తీరుతో సగటు వ్యక్తి గుండె ఆగిపోతోంది. పదుల రూపాయల లంచం నుంచి వందలు దాటి వేలను లెక్క చేయకుండా లక్షల లంచమిచ్చే ముచ్చట చెబితే తప్ప అధికారులు పని చేయడం లేదు. ముఖ్యంగా జిహెచ్ఎంసి కార్యాలయంలో పని అంటే అంతే సంగతులు. గుండెను గట్టిగా అదిమిపట్టుకొని వెళ్లాల్సిందే! అంతలా ప్రజలను పీడించుకు తినడంలో సంతోష్ సింగ్ ఘనాపాఠి.

### డిసి కన్నా టిపిఓ పవర్ పుల్. మణికొండ సర్కిల్ లో డిప్యూటీ కమిషనర్ కన్నా టిపిఓ వెరీ పవర్ పుల్.

అతను ఆడింది ఆట. పాడింది పాట. లంచాలు మెక్కడంలో సంతోష్ రూటే సెపరేటు. ఇప్పటి వరకు హైదరాబాదులో దాదాలు, రౌడీ షీటర్లే గ్యాంగులు మెంటైన్ చేసేవారని విన్నాం. ఈ సింగ్ కూడా దాదాపు 20 మంది ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకున్నాడు. వాళ్లందరికీ నెల నెలా జీతాలు. జల్సాలు. ఒక ఉద్యోగి ఓ 20 మందికి జీతాలివ్వడం అంటే అతని సంపాదన ఎంత వుండాలి? తాను నియమించుకున్న ప్రైవేటు సైన్యానికే నెలకు పది లక్షల రూపాయల దాకా ఖర్చు చేస్తారు. అంటే ఈ ఉద్యోగి ఒక్క రోజు లంచంతో సమానం. అంతగా లంచాలు తీసుకోవడంలో ఆరితేరిపోయాడు. అలా సంపాదించిన లంచాల సంపాదనలో కొంత మొత్తం ఆపై అధికారులకు కప్పం కడుతుంటాడు. గతంలో జాగీర్ధారులు ప్రజలను పీడించి సంపాదించిన సొమ్ములో కొంత రాజులకు చెల్లించినట్లు, ప్రభుత్వ ఉద్యోగులైనందుకు వీళ్లు జనం మీద పడి దోచుకుతింటున్నారు. సర్కిల్ పరిధిలో కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి అనుమతులు పొందాలంటే లక్షలు ముట్టజెప్పాల్సిందే. ఇక నిర్మాణాలు జరుగుతున్న ప్రాంతాలకు వెళ్లి బిల్డింగ్‌ల యజమానులను రకరకాలుగా బెదిరించాలి. ఏదో ఒక లొసుగు ముందుంచాలి. సింగ్ ప్రైవేటు సైన్యం వివరాలు సేకరిస్తారు. సార్ పంపించారని బెదిరిస్తారు. వెంటనే సింగ్ రంగంలోకి దిగి బుల్డోజర్ పంపమంటావా? అని హెచ్చరిస్తారు. దాంతో బిల్డింగ్ యజమానులు తప్పని పరిస్థితుల్లో అడిగినంత అప్పగిస్తుంటారు. ఇదీ సింగ్ చేసే నిత్య దందా! అన్ని రకాల అనుమతులున్నా సరే...ఏదో ఒక కారణం చూపి వసూలు చేయడంలో సింగ్ టెక్నిక్కే వేరు.

### గతంలో అనేక ఆరోపణలతో సింగ్ సస్పెండ్ అయ్యాడు.

కొంత కాలానికి కొలువులో చేరాడు. కొలువు తిరిగి పొందేందుకు పెద్దగా కష్టపడింది లేదు. మళ్ళీ కొలువు పోయినా పెద్దగా ఫరక్ పడేది లేదు. ప్రభుత్వ ఉద్యోగం అంటే అక్షయ పాత్రలా తయారైంది. శాఖలు కామదేనువులా మారాయి. ఇంకేముంది దీపమున్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి. కొలువు ఎంత కాలం వున్నా సరే...ఊడినా సరే...జీవితాంతం కష్టపడి రిటైర్ మెంటు తర్వాత సుఖపడేదేమీ వుండదు. తర్వాత కాలం ఎలాంటి చీకు చింత లేకుండా బతకాలి. తరతరాలు కూర్చొని తినాలి అనుకునే వారు ఉన్నత ఉద్యోగులలో చాలా మంది తయారయ్యారు. అవకాశం వున్నప్పుడే దండుకోవాలి. దోచుకోవాలి. దాచుకోవాలి. కొలువుకు ఇబ్బందులొస్తే వాటిలో కొంత వాళ్లది కాదనుకుంటే సరి...అనుకుంటున్నారు. ఇష్టానుసారం సంపాదనకు ఎగబడుతున్నారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే జీతాలు తీసుకుంటున్నామన్న సోయి లేదు. ప్రజల బిక్ష మీదనే ఆధారపడి బతుకుతున్నామన్న కృతజ్ఞతల అంతకన్నా లేదు. అందుకే మణికొండకు మళ్ళీ తిరిగి వచ్చి ఆరు నెలలు...సంపాదక కోట్లకు కోట్లు. ఇంతలా సంపాదిస్తూ వ్యవస్థకే సవాలు విసురుతున్నా పట్టుకుంటున్న వారు లేరు. సింగ్ మీద అనేక పిర్యాదులున్నాయి. అయినా చర్యలు తీసుకునే ధైర్యం ఎవరికీ లేకపోతోంది. తాను నియమించుకున్న 15 మంది ప్రైవేటు సైన్యంతో మణికొండ సర్కిల్ లో నిర్మాణాలపై నజర్ పెట్టించి, రోజుకో కాలనీ మీద పడుతుంటారు. నిర్మాణాలకున్న అనుమతుల తనిఖీ పేరుతో బెదిరింపులకు దిగుతారు. లక్షలు వసూలు చేస్తున్నారు. అడిగిన దానికి ఒక్క పైసా తక్కువైనా కూల్చేస్తామని హెచ్చరిస్తూ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు.



Manikonda: Cracking the whip against erring officials failing to perform duty well with vigor, the Ranga Reddy district collector has suspended a Town Planning Official of Manikonda Municipality for turning nelson's eye to unauthorised construction under his area of operation.

It is said that, after slapping a show-cause notice to T Santosh Singh on September 8, against dereliction in preventing identified unauthorised construction, the collector finally suspended him under Section 48 (3) of Telangana Municipalities Act 2019, on September 14 for committing negligence in discharging duty.

### రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అందులో లొసుగులు ఆసరా చేసుకొని సంపాదనకు ఎగబడడంలో సింగ్ దిట్ట.

గతంలో అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని చెప్పడంతో, కనిపించిన ప్రతి బిల్డింగ్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన చరిత్ర సింగ్‌ది అంటారు. ఇక తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన హైడ్రా విభాగం మణికొండ టిపివో సంపాదనకు కలిసొచ్చేదిగా మారిందంటున్నారు. గతంలో తెలిసీ తెలియక రియల్ వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి, కొన్ని సంవత్సరాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారిలో సింగ్ రైళ్లు పరగెత్తేలా చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే అడ్డూ అదుపు లేకుండా సింగ్ ప్రజల నుంచి లంచాలు వసూలు చేస్తున్నారు. కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు. కొత్తగా తెచ్చిన హైడ్రా సింగ్ లాంటి వాళ్లకు వరంగా మారనున్నదన్న మాటలు వినిపిస్తున్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో హైడ్రా ఒక సంచలనంగా మారింది. ఆ సంస్థ కమిషనర్ రంగనాథ్‌కు అప్పగించారు. ఆయన అక్రమ కట్టడాలపై కొరడా ఝుళిపిస్తున్నారు. హైడ్రా అనేది కేవలం చెరువుల ఆక్రమణ, ప్రభుత్వ స్థలాలు, అసైన్డ్ భూముల చెరబట్టిన వారిపై దృష్టి పట్టాలి. అయితే నగర శివారులో కొన్ని దశాబ్దాలుగా చిన్ని చిన్న కుంటలను ఎప్పుడో మాయం చేశారు. ఇప్పుడు వాటి ఆనవాలు కూడా కష్టం. కానీ ప్రభుత్వం వద్ద వాటికి సంబంధించిన రికార్డులున్నాయి. ఇక చెరువుల విషయంలో అవి చిన్న కుంటలుగా మారి, ఆక్రమణలకు గురయ్యాయి. ఇప్పుడు ఆయా ప్రాంతాలలో జరిగిన రియల్ వ్యాపారులను నమ్మి కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న వాళ్లు చాలా మంది వున్నారు. వాళ్లపై హైడ్రా దృష్టి పడకుండా చూస్తామని చెప్పి కూడా సింగ్ అనుచరులు దందా మొదలుపెట్టినట్లు సమాచారం. ఇలా ప్రభుత్వం చేసే మంచి పనులను కూడా ఆదాయ మార్గాలుగా మలుచుకొని అక్రమ సంపాదనకు ఎగబడిన సింగ్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. లేకుంటే ప్రజలను దోచుకుతినేందుకు పై అధికారులు సహకరిస్తున్నట్లే అనుమానాలు కూడా వ్యక్తమౌతున్నాయి.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY




గురువారం 15-08-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 115 రూ॥ 6.00



## పలు దేశాల్లో ఆగస్ట్ 15ననే స్వాతంత్ర్య ఉత్సవాలు

- 14ననే పాక్ ఆవిర్భావం... స్వాతంత్ర్య దినోత్సవం
- కొరియా దేశాల్లోనూ నేడే స్వాతంత్ర్య దినోత్సవం

10లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
భారతదేశం తెల్లదొరల పాలన నుండి విముక్తి పొందిన రోజు.. బానిసత్వం నుండి స్వేచ్ఛను సంపాదించుకున్న రోజూ ఆగస్టు



## ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించిన పోలీసులు

- ఉగ్ర మూకల హెచ్చరికలతో అప్రమత్తం
- అడుగడుగునా తనిఖీలు ముమ్మరం

10లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
దేశ రాజధాని ఢిల్లీలో భద్రతాధికారులు హైఅలర్ట్ ప్రకటించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఉగ్ర ముప్పు




## ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియర్

- హైకోర్టు తీర్పుపై స్టే విధించిన సుప్రీం
- నియామకాన్ని అడ్డుకోలేమన్న సుప్రీం కోర్టు

10లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
తెలంగాణలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకానికి లైన్ క్లియరైంది. ఇప్పటికే కోదండరాం, అమీర్ అలీఖాన్





## ఇంకెన్నాళ్లీ ఆర్థిక అసమానతలు

- వ్యవసాయరంగం పురోగమిస్తేనే అభివృద్ధి సాధ్యం
- వ్యయసాయాధారిత పరిశ్రమల స్థాపన లక్ష్యం కావాలి

10లో

న్యూఢిల్లీ,నేటిధాత్రి:
దేశంలో వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలను అభివృద్ధి చేయలేనంత కాలం ఈ దేశం ఆర్థికంగా పురోగమించదని నిపుణులు పదేపదే సూచిస్తున్నా..అందుకు అనుగుణంగా అడుగులు వేయడం లేదు. దేశ జనాభాకు



# విజయవంతంగా ముగిసిన సీఎం విదేశీ పర్యటన

- 36 వేల కోట్ల రికార్డు
- అమెరికాలో రూ.31502 కోట్లు
- దక్షిణ కొరియాలో రూ.4500 కోట్లు
- తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ
- 25 కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందాలు
- విజయవంతమైన సీఎం విదేశీ పర్యటన
- ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు

## శంషాబాద్ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు..

హైదరాబాద్,నేటిధాత్రి:
ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం విదేశీ పర్యటన విజయవంతమైంది. పెట్టుబడుల లక్ష్య సాధనలో సరికొత్త రికార్డు నమోదైంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణకు భారీగా పెట్టుబడులు వెల్లువెత్తాయి. అమెరికా పర్యటనలో రూ.31502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే స్పందన వెల్లువెత్తింది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు ముందుకు వచ్చాయి. రూ.4500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనతో మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. మొత్తం 25

10లో



## నేడు సీతారామకు ప్రారంభోత్సవం

- సీఎం చేతుల మీదుగా పైలాన్ ఆవిష్కరణ
- వైరాలో భారీ రైతు సభ..చివరిదశ రుణమాఫీకి నిధుల విడుదల

భద్రాద్రి కొత్తగూడెం,నేటిధాత్రి:
జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

10లో

## కంపు కొడుతున్న పల్లెలు, పట్టణాలు

### ప్రజా పాలన అంటే.. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..?



- కాంగ్రెస్ పాలనలో పారిశుధ్యం కొరవడింది
- నిధులు విడుదల లేక నీరసించిన గ్రామాలు
- మాజీమంత్రి కేటీఆర్ ఘాటు విమర్శలు

హైదరాబాద్,నేటిధాత్రి:
కాంగ్రెస్ పాలనలో.. పల్లెలు, పట్టణాలు కంపు కొడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఓవైపు తెలంగాణ పల్లెల్లో పాలన పూర్తిగా పడకేసింది.. మరోవైపు పట్టణాల్లో పరిస్థితి అధ్వాన్నంగా మారింది.. ప్రజా పాలన అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోవడంతో పంచాయతీలు తీవ్ర

10లో

## ఖాళీ చేతులతో రేవంత్ రెడ్డి వచ్చాడు

### కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ ,నేటిధాత్రి:



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పది రోజుల పాటు విదేశాల్లో పర్యటించిన రేవంత్ రెడ్డి.. ఇవాళ ఖాళీ చేతులతో హైదరాబాద్‌కు తిరిగి వచ్చాడని కేఏ పాల్ పేర్కొన్నారు. ఇవాళ ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి ఇవాళే హైదరాబాద్‌కు వచ్చారు. పది రోజుల పాటు విదేశాల్లో తిరిగి ఇవాళ ఖాళీ చేతులతో రేవంత్ రెడ్డి వచ్చారు. అమెజాన్, మైక్రోసాఫ్ట్‌తో పాటు ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ కంపెనీలు కానీ పెట్టుబడులు పెట్టాయా..? అమెరికాలో కొన్ని వేల కంపెనీలు ఉంటాయి.. ఒక్క కంపెనీ అయినా తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందా..? అంటే లేదు.. కేవలం రేవంత్ రెడ్డి ఖాళీ చేతులతో తిరిగొచ్చారు అని కేఏ పాల్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రులందర్నీ తీసుకుపోతానని గతంలో రేవంత్ రెడ్డికి చెప్పాను. ఇప్పటికే సీఎంలతో అనేక మీటింగ్‌లు పెట్టాను. అమెజాన్, టెస్లా సీఈవోలను కలుద్దామని చెప్పాను. వారం రోజుల్లో ఆస్టిన్, డల్లాస్, న్యూయార్క్, లాస్ ఏంజెల్స్‌తో పాటు మరిన్ని నగరాలకు వెళ్దామన్నాను. మాట కూడా ఇచ్చాను. జనవరి నుంచి ఇప్పటి వరకు నాతో రాలేదు. ఇప్పుడు ఎన్ని ట్రిప్పులు వేసినా రాజకీయ నాయకులను ఎవరు నమ్మరు అని రేవంత్ రెడ్డికి ఇప్పుడు అర్థమైంది అని కేఏ పాల్ అన్నారు.

## కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి గృహ జ్యోతి పథకం వర్తింప చేయండి

### ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి : భట్టి విక్రమార్క



హైదరాబాద్ ,నేటిధాత్రి:
విద్యుత్ ఉత్పత్తి విషయంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో ట్రాన్స్ కో, జెన్ కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అధికారులతో ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జెన్ కో నిర్వహించే విద్యుత్తు ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను పరిష్కరించడానికి త్రిసభ్య కమిటీ వేయాలని సూచించారు. విద్యుత్ ఉత్పత్తి రంగ సంస్థల్లో ఏర్పడే సాంకేతిక సమస్యలను ఈ కమిటీ క్షేత్రస్థాయికి వెళ్లి అధ్యయనం చేసి పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదిక ఇవ్వాలని చెప్పారు. వారిచ్చిన నివేదిక ఆధారంగా జెన్ కో సీఎండీ నిర్ణయం తీసుకుని విద్యుత్తు ఉత్పత్తికి అంతరాయం రాకుండా చూడాల్సిందిగా ఆదేశించారు.

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్ -1లో జనరేటర్ ట్రాన్స్ ఫార్మార్ మరమ్మతులు చేయాలా? లేక కొత్తది కోనుగోలు చేయాలా? అనే అంశాన్ని టెక్నికల్ కమిటీకి పరిశీలిస్తోందని తెలిపారు. డిసెంబర్ 2023కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఈ సందర్భంగా అధికారులకు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతేవెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి ఆలసత్వం వహించవద్దని ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న గృహజ్యోతి పథకం గురించి ఆరా తీశారు. గృహజ్యోతి పథకానికి అర్హులై ఉండి గతంలో దరఖాస్తు చేసుకోని వారికి తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించి గృహ జ్యోతి పథకాన్ని వారికి వర్తింపచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్ స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందని చెప్పారు. అందులో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదని మిగతా వాటికి స్థలాలు కలెక్టర్లు కేటాయించాల్సి ఉందని చెప్పారు.

కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు ఎన్ని మెగావాట్ల విద్యుత్ ను ఉపయోగిస్తున్నారు? అందుకు ఎంత మేర ఖర్చు అవుతోందో మొత్తం వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టంగా చెప్పారు. ఈ సమస్య సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల హాస్టళ్ల సమస్యలపై దృష్టి

- అధికారులు తరచూ సందర్శించాల్సిందే
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

సిద్దిపేట,నేటిధాత్రి:
రాష్ట్రంలో గురుకుల హాస్టల్లలో సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం జిల్లాలో హుస్నాబాద్ క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... ప్రతి జిల్లా కలెక్టరు, శాసనసభ్యులు, విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు.

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించామన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోందని.. త్వరలోనే విద్యార్థులకు శుభవార్త చెప్తామని తెలిపారు. విద్యారంగ సమస్యలకు 5,000 కోట్ల రూపాయలు కేటాయించామన్నారు. అసౌకర్యాలతో ఉన్న అన్ని విద్యాసంస్థలకు స్థలాల కేటాయింపు జరిపి పక్కా భవనల నిర్మాణం చేపడతామని తెలిపారు.

## అగసర నందిని ఏం పాపం చేసింది..?

### రేవంత్ సర్కార్‌ను నిలదీసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్






హైదరాబాద్ ,నేటిధాత్రి:
ఆసియా గేమ్స్‌లో కాంస్యం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్ అగసర నందిని ఏం పాపం చేసింది..? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ అథ్లెట్ అంటే చిన్న చూపు? అని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిలదీశారు. ఒక వైపు

10లో

## ఇంత బలహీన ప్రభుత్వాన్ని చూడలేదు

- ఎనిమిది నెలలకే చేతులెత్తేసిన కాంగ్రెస్
- విరుచుకుపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి




హైదరాబాద్,నేటిధాత్రి:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను పాలించిన కిరణ్ రెడ్డిదే బలహీన ప్రభుత్వం అనుకున్నాం.. కానీ ఇవాళ తెలంగాణ రాష్ట్రంలో అంతకు మించిన బాధ్యతరాహిత్య పాలన వచ్చిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో వీధుల్లో పిచ్చి కుక్కలు ప్రజల్ని కరుస్తుంటే, కనకపు సింహాసనాల మీద కూర్చున్నవేమో ఇచ్చిన హామీలు నెరవేర్చమని ప్రశ్నిస్తే ప్రతి పక్షాన్ని కరుసున్నాయి అంటూ జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ భవన్‌లో జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ నేతలకు హామీలు ఇచ్చుడు, ఒట్లు పెట్టుడు ఒడిసిపోయాయి. ఉన్నమాటంటే ఉలిక్కిపడుతున్నారు. కాంగ్రెస్ మంత్రులు భుజాలు తడుముకుని సమాధానాలు చెప్పలేక ఏడ్చే పరిస్థితి

10లో

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
14-08-2024 బుధవారం

# రైతు ఋణమాఫీ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిధాత్రి :**
దుమ్ముగూడెం మండలం లక్ష్మి నగరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో రైతు ఋణమాఫీ పథకం ద్వారా లబ్ది పొందిన రైతులకు ఋణాలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి తెల్లం సీతమ్మ, సొసైటీ చైర్మన్ కివిడి ఎల్లారెడ్డి, సొసైటీ డైరెక్టర్ లు, శ్రీనుబాబు, బొల్లి. వెంకట్రావ్, బొల్లి. సూర్యచంద్రరావు, కాలువ. పూర్ణయ్య, పిసోడి. వెంకటేశ్వర్లు, పాయం. చలపతి రావు, సొసైటీ సీఈఓ బిందు, స్టాఫ్, గంగరాజు, సురేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం చేసిన బాదం



**వనపర్తి నేటిధాత్రి:**
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రదాకార్యాదర్శి బాదం వెంకశ్వర్లు వారి మిత్రులు మదనాపురం. కమిటి చైర్మన్ పల్లె పాగు ప్రశాంతును ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా బాదం మాట్లాడుతూ రాజకీయాల్లో పదవులు రెండు రకాలుగా వరిస్తుందని ఒకటి డబ్బు బలం కండబలం ఉన్న వారికి పదవులు వస్తాయని బాదాం తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేసి సిద్ధాంతపరంగా ఉన్న సంస్కారవర్తులకు పదవులు వస్తాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చేసిన సిద్ధాంత సేవలను గుర్తించి. పల్లెపాగు ప్రశాంత్‌కు మదనా పురం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని దేవర్ కద్ర, ఎమ్మెల్యే దమగ్న పురం జి మధుసూదన్ రెడ్డి పదవి ఇచ్చారని పనిచేసే పల్లెపాగు ప్రశాంత్ సేవలు రైతుల కు సేవలు అందించాలని బాదం కోరారు.
బాదం వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పల్లెపాగు ప్రశాంత్‌ను అభినందించారు కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా మైనోద్దిన్, పద్మ అయ్యన్న, ప్రజాతంత్ర జిల్లా విలేకరి నాకొండ యాదవ్, మాజీ వార్డు సభ్యులు తోళ్ల నరేంద్ర నాయుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాలెం వెంకట్ రెడ్డి, కొత్తకోట ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు శ్రీధర్ శాలువాతో సన్మానిం చారు. కాలంలో ఉన్నత స్థాయికి ఎదగాలనిఆకాంక్షించారు.

# బాలికల సంక్షేమ హాస్టల్లో సంక్షేమం కరువు







- బాత్రూములకు కనీసం డోర్లు లేని పరిస్థితి.
- పర్మినెంట్ వార్డెన్ లేక ఇన్చార్జి వార్డెన్ రావడంలేదని ఆరోపణ.
- సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్.

**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో గల బాలికల వసతి గృహం అధ్వానంగా మారింది ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మౌలిక వసతులు లేక బాలికలు ఇబ్బంది పడుతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ అన్నారు, గురువారం రోజు మండల కేంద్రంలోని బాలికల వసతి గృహాన్ని సందర్శించడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హాస్టల్లో స్నానం చేసే గదులకి డోర్ లు లేని పరిస్థితి, హాస్టల్ లోపట చెట్లు ఎపుగా పెరిగిపోయాయి. పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని పర్మినెంట్ వార్డెన్ లేక ఇంచార్జి వార్డెన్ కేటాయించడం వల్ల ఒకే వార్డెన్ 3 హాస్టల్ ఇంచార్జి గా కొనసాగుతున్నారు అని తక్షణమే పేర్మినెంట్ వార్డెన్ ని కేటాయించాలని డిమాండ్ డిమాండ్ చేస్తున్నాం, అలాగే రేగొండ.. మొగుళ్లపల్లి.. చిట్యాల మండలాల లో ఉన్నటువంటి బాలబాలిక ల లోకల్ హాస్టల్ ల భలోపేతానికి మౌలిక వసతులు కల్పించడానికి ఉన్నత అధికారులు చర్య తీసుకోవాలి అని. ప్రతి హాస్టల్ వార్డెన్ స్థానికంగా గా ఉండి పిల్లల కు రక్షణ కల్పించాలని జిల్లా ఉన్నత అధికారి ప్రతి హాస్టల్ ని సందర్శించాలని అన్నారు అతని వెంట ఏఐఎస్ఎ . విద్యార్థి సంఘ జిల్లా ఇంచార్జ్ చేరిపెల్లి విజయ్ పాల్గొన్నారు..

# సీఎంఆర్ఎఫ్ ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించిన ఎంపీ

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**డెస్క్, నేటిధాత్రి :**
అనారోగ్యంతో బాధపడుతున్న యువకుడికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 2,00,000 రూపాయల లెటర్ ఆఫ్ క్రెడిట్ ఇప్పించారు. ఎంపీ రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తికి చెందిన నిరుపేద దుబ్బాక రవి 22ఏళ్ల కుమారుడు రణధీర్ అనారోగ్యానికి గురై హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసి మెరుగైన చికిత్స కోసం సీఎంఆర్ఎఫ్ కు సిఫార్సు చేశారు. ఎంపీ వద్దిరాజు సిఫార్సు లేఖను అధికారులు వెంటనే పరిశీలించి రూ. 2,00,000 ఎల్ఓసీ మంజూరు చేశారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రణధీర్ తండ్రి రవికి బుధవారం ఎంపీ రవిచంద్ర అందజేశారు. ఈ సందర్భంగా రవి ఎంపీ వద్దిరాజుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీసు వాహనాలను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ గిరిధర్



**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా పరిధిలోని పోలీసు వాహనాల ను వనపర్తి జిల్లా ఎస్ రావుల గిరిధర్, జిల్లా ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పరిశీలించారు. వాహనల పనితీరు, పై రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ లు నివేదిక ఎస్పీ కి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధి లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో పోలీస్ వాహనాలు ప్రజా సేవలకు, ఎలాంటి ఆటంకం కలగకుండా సాఫీగా ప్రజా సేవలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. వాహనాల నిర్వహణ లోటుపాట్లపై నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టి సమగ్ర నివేదికను ప్రతి నెల సమర్పించాలని మోటార్ వాహనాల అధికారిని ఎస్పీ కోరారు. వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వాహనాలను కండిషన్లో ఉంచుకోవాలని వాహనాల డ్రైవర్లను ఎస్పీ ఆదేశించారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచు కోవాలని ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్ , టైర్ల నిర్వహణ ఉత్తమ ప్రమాణాలను పాటించుకుంటూ డ్రైవర్లకు నిర్వహణపై ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహించాలని కోరారు ఏంటి కార్యాలయంలో డ్రైవర్ల విశ్రాంతి గది క్యారం బోర్డు డ్రైవర్లతో అధికారులతో కొద్దిసేపు సరదాగా ఆడారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శ్రీ రామదాసు తేజావత్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ అప్పలనాయుడు ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లపై పొంగి పొర్లుతున్న డ్రైనేజీ నీళ్లు

## ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోని జీహెచ్ఎంసి అధికారులు





**కాప్రా, నేటిధాత్రి :**
సాయిరాం నగర్ కాలనీల కాప్రా డివిజన్ వన్‌లోని 40 ఫీట్ రోడ్డు నందు రెండు రోజుల క్రితం కురిసిన వాన వల్ల సాయిరాం నగర్ కాలనీలోని 40 ఫీట్ రోడ్డు పైన డ్రైనేజీ పొంగి మురిలా ప్రవహిస్తుంది దీని వాళ్ళ కాలనీలోని ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురి అయితున్న జిహెచ్ఎంసి అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినాకూడా పట్టించుకోవడం లేదు ఈ యొక్క 40 ఫీట్ రోడ్డు డ్రైనేజీ టు ఫీట్ లైను వేయించమని ఎన్నిసార్లు చెప్పినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు దీనివల్ల డ్రైనేజీ చిన్నపాటి తేలికపాటి వర్షం పడ్డ హెవీ లోడ్ అయినా కూడా ఇట్లా రోడ్లపై డ్రైనేజీ పొంగి పారుతుంది దీనివల్ల మా కాలనీలోని ప్రజలకు డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చాయి ఈ విష జ్వరాలతో బాధపడుతున్నారు అయినా కూడా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు తక్షణమే ఇప్పుడైనా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాము సాయిరాం నగర్ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
మొగుళ్లపల్లి,ఆగస్టు14బీ– చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కల్పిస్తుందని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు బోయిన కుమారస్వామి తెలిపారు. వివిధ కారణాల వలన టెన్త్, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. చివరి గడువు 10.09.2024 వరకు ఉందని, పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, క్యాస్ట్ , ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటో, ఇంటర్ చదువుకునేవారు పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో మొగుళ్లపల్లి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు సెంటర్ కోఆర్డినేటర్ బోయిన కుమార్ స్వామి 9866608361 ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ షూల పంపిణీ






**డెస్క్, నేటిధాత్రి :**
బీఎస్ఎన్ఎల్ నుండి పదవీ విరమణ పొందిన యశోదా దేవి వారి కుమారుడైన రవి కిషోర్ రాయుడు (తల్లి కుమారులు) ఏవివి పాఠశాల విద్యార్థులకు సుమారు రూ. 15,000 ల విలువ చేసే స్కూల్ షూలను వితరణ చేశారు. ప్రిన్సిపాల్ డా.ఎ.భుజేందర్ రెడ్డి మాట్లాడుతూ దాతల యొక్క దాతృత్వానికి కృతజ్ఞతలను తెలియపరుస్తూ తాను దానం చేస్తూ తనతో పాటు ఈ నాటి దాతలను కూడా దాతృత్వం వైపు తీసుకొని వచ్చి ఈ నాటి కార్యక్రమ నిర్వహణలో ప్రముఖ పాత్ర వహించిన శ్రీ నాళ్ళ సోమనాథంకి ప్రత్యేక ధన్యవాదాలను తెలియచేసారు. శ్రీ నాళ్ళ సోమనాథం మాట్లాడుతూ మనందరికీ కూడా పాదరక్షలు అవసరమని ముఖ్యంగా ఈ పాఠశాల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులైనప్పటికీ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల్లాగా కనిపించాలనే దృక్పథంతో ఇవ్వబడిన ఈ స్కూల్ షూలను ధరించాల్సిన అవసరమున్నందున వీటిని నిత్యము ధరించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.. తదనంతరం దాతలను ఘనంగా సత్కరించారు.
ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల అకాడమిక్ సలహాదారులు శ్రీ వాసుదేవులు, ఉపాధ్యాయ బృందం ఎ. సంధ్యారాణి, ఎన్. నవీన్, యం. వాసంతి, జి. భాగ్యలక్ష్మి, వి. రమాదేవి, జి. వీరేశలింగం, ఫిలిప్ లాజరస్, చిలుక భాస్కర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యూనివర్సిటీ పనులు వెంటనే ప్రారంభించాలి

- యూనివర్సిటీకి కేంద్రం బడ్జెట్ కెటాయించాలి
- గిరిజన యూనివర్సిటీకి కెటాయించిన స్థలాన్ని పరిశీలించిన ఏఐఎస్ఎఫ్ బృందం




**ములుగులో, నేటిధాత్రి :**
తెలంగాణకు కెటాయించిన గిరిజన యూనివర్సిటీపై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ స్థలాన్ని ఏఐఎస్ఎఫ్ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, తెలంగాణ విభజన చట్టంలో పొందుపరిచిన గిరిజన యూనివర్సిటీ పనులు ఇప్పటికీ ప్రారంభించకపోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటి వరకూ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని దుయ్యబట్టారు. తమ ప్రాంతంలో గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే, ఉన్నత విద్యలో అవకాశాలు వస్తాయని, తమ బతుకులు బాగు పడతాయని ఆశించిన వారి ఆశలు అడియాశలు అయ్యా యని విమర్శించారు. తెలంగాణ విభజన హామీలను అమలు చేయని ప్రధాని నరేంద్ర మోడీకి గిరిజనుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి గిరిజన యూనివర్సిటీ పనులు ప్రారంభించాలని, లేదంటే సమ్మక్క సారలమ్మ స్ఫూర్తితో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర యూనివర్సిటీల ఇంచార్జ్ రెహమాన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సొత్కు ప్రవీణ్ కుమార్, ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి.సాగర్, భూపాలపల్లి జిల్లా కార్యదర్శి నేరెళ్ళ జోసెఫ్, గోలి లావణ్య, గడ్డం స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**భూపాలపల్లి, నేటిధాత్రి :**
కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలబడుతుందని, రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ప్రజా పాలనతో లబ్ధి జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా రేగొండ మండల కేంద్రంలోని పరకాల – భూపాలపల్లి ప్రధాన రహదారిపై ఉన్న ఎస్.ఎస్ అగ్రిమాల్ వద్ద జయ శంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏకకాలంలో రైతులకు రూ.రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. అనంతరం రైతులకు ఉచిత మందుల పంపిణీ, గుర్తింపు కార్డు, వివిధ పంటల పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని సుప్రసిద్ధ కొడవటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం అక్కడ పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం కాకర్లపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పోచమ్మ తల్లి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాకర్లపల్లి %=ఒదీ% రోడ్డు నుండి పొనగల్లు గ్రామం వరకు రూ. 150 లక్షలతో బీటీ రోడ్డు రెన్యువల్ పనులకు కొబ్బరికాయ కొట్టి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రేగొండ మండల ముఖ్య నాయకులతోపాటు, వివిధ శాఖల అధికారులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య పోరాటం నారి శక్తి

**సాఖీ :** ఆంగ్లేయుల చెరను
వీడ పోరాటము.......
మేమున్నామని నడుము కట్టె నారి లోకము..
**పల్లవి :** గురుతు చేసు కుందాము ఆ నాటి కాలము..
అనాగరికపు అణచి వేత విషపు కల్పము..
**చరణం :** స్వాతంత్ర బాధ్యత నీ ముందు ఉ ఒడగా
వెనకుండి నడిపింది మహిళేనురా.
సరిహద్దున దుష్టమూక నిలువరింపగా
నిను దేశమాత కర్పించిన మహిళ గొప్ప రా.
అక్క,చెల్లి, ఆలి , తల్లి బంధమేదైనా
భరతమాత బంది విడువ త్యాగధనులు రా.
దేశమాత దాస్య శృన?లాలను తెంప
మహిళలంతా మినుగురులై సమిదలైరిరా.
ఉగ్గు పాలతో నీకు ధైర్యము తాపి
పోరాటపటిమ నేర్పినది కన్నతల్లి రా.
"గురుతు"
**చరణం :** తిరుగుబాటు తలకెత్తుకున్న
ఝల్కర్బాయి
హజ్రత్ ఝాన్సీ,చిన్నమ్మ ను గుర్తు చేయరా..
ఉద్యమాల నలుదిక్కులెలుగెత్తి చాటగా
-సరోజిని నాయుడే మార్గదర్శి రా..
ఇంతి విద్య నే విశ్వానికి వెలుగుగా–
సావిత్రిబాయి పూలెనే స్వాగతించరా..
ఉప్పు సత్యాగ్రహం – క్విట్ ఇండియా పోరులో
అరుణా అసఫ్ అలీ అడుగు జాడరా "గురుతు"
**చరణం :** సైమాన్ గోబాకంటూ
అంగ్లేయులకెదురేళ్లగా
,ఉషామెహతాని మనం
మరువద్దురా..
సమ సమాజ-సాధికారతకు
కృషిచేసిన
మేడంకామాను మనం
మరవద్దురా.. ..
జాతి పితకే వెన్నుదన్నుగా జతయి
నడిచిన
కస్తూర్బాగాంధీ ను మరవద్దురా
ఛత్రపతి శివాజీ అడుగు ఖడ్గ
పదునై చేతికందిన
జీజాబాయి శౌర్యాన్ని అసలే
వీడొద్దు రా " గురుతు"



మాధవి లత
నేషనల్ హ్యూమన్ రైట్స్
రంగారెడ్డి జిల్లా కన్వీనర్
: 9392913413

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
15-08-2024 బుధవారం



# ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ ని సందర్శించిన ఎమ్మెల్యే

**దుమ్ముగూడెం, నేటిధాత్రి :**
దుమ్ముగూడెం మండలంలో ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ ను సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి తెల్లం సీతమ్మ,మండల నాయకులు లంక అబ్బులు, పూజారి సూరి, నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి, సాంబశివరావు, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదల స్వాధీనంలోని ప్రభుత్వ భూములను రెగ్యులరైజ్ చేయాలి

- వరంగల్ నగరంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలి
- ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



**నర్సంపేట/వరంగల్ జిల్లా ప్రతినిధి, నేటిధాత్రి :**
పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించి పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐ(యు) వరంగల్ నగర కమిటీ సమావేశం నల్లెల రాజేందర్ అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో వేలాది మంది పేదలు నిలువ నీడ కోసం ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని అనేక నిర్బంధాలను తట్టుకొని నివాసం ఉంటున్నారని గత ప్రభుత్వం వారిని విస్మరించిందని ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పేదలకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఆదుకోవాలని ఈ క్రమంలో అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణానికి తక్షణమే డబ్బులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనర్హుల ఆధీనంలో ఉన్న ప్రభు త్వ భూములను గుర్తించి స్వాధీన పరుచుకోవాలని కోరారు. గత ప్రభుత్వం పేదలపై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. వరంగల్ నగర అభివృద్ధికి గత ప్రభుత్వం ఎన్నో ఆశాజనకమైన హామీ ఇచ్చి తుం గలో తొక్కిందని ఈ ప్రభుత్వమైనా నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించి ప్రత్యేక నిధులు కేటా యించి ఇచ్చిన హామీ ప్రకారంగా రెండో రాజధా నిగా తీర్చిదిద్దాలన్నారు.

**నగర సమస్యల పరిష్కారానికై క్యాంపెయిన్..**

వరంగల్ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న అంతర్గత రోడ్లు డ్రైనేజీ చెత్తాచెదారం తదితర సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో వారం రోజులపాటు పర్యటనలు నిర్వహించి ఆగస్టు 20న స్థానిక అధికారులకు, 22న మున్సిపల్ కమిషనర్ కు సమస్యలపై ఆందోళన నిర్వహించి మెమోరాండం ఇస్తామని నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ తెలిపారు.
ఈ సమావేశంలో వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర నాయకులు ఐతమ్ నాగేష్, మాలి ప్రభాకర్, ఎగ్గెని మల్లికార్జున్, అప్పనపురి నర్సయ్య, నలివెల రవి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల హామీలను వెంటనే అమలు చేయాలి



**నర్సంపేట, నేటిధాత్రి :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ఇచ్చే కాటమయ్య రక్షణ కవచాలు వృత్తి చేసుకునే ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన,శాశ్వత వికలాంగులకు ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని పేర్కొన్నారు. గీత కార్మికులకు ప్రస్తుతం ఇచ్చే పెన్షన్ ఎలాంటి షరతులు లేకుండా 50 సంహాత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలన్నారు. తొలి బహుజన వీరుడు,సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి లోగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు తో పాటు ఆయన జయంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలిపారు. వరంగల్ జిల్లాలో మోకుదెబ్బ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ, గ్రామాన ఈ నెల 18 నుండి 25 వరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 374 వ జయంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే నర్సంపేట పట్టణంలోని పాపన్న విగ్రహం వద్ద ఈ నెల 25 న విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జయంతి నిర్వహిస్తున్నామన్నారు. పాపన్న గౌడ్ గౌడ కులానికే కాదు, బహుజనులందరికి నాయకుడని, బహుజన రాజ్యం కోసం నిజాం పాలకులపై పోరాడిన గొప్ప యోధుడని,తన ప్రాణాలు త్యాగం చేసిన వీరుడని ఆయన అభివర్ణించారు. పాపన్న గౌడ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత రాజకీయాల్లోకి రావాలని రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో మోకుదెబ్బ గౌరవ సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, బోడిగే మల్లేశం గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శి పుల్లూరి శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి మర్ద గణేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు గండి గిరి గౌడ్, యువజన సంఘం డివిజన్ అధ్యక్షులు ఏరుకొండ కర్ణాకర్ గౌడ్, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాంపల్లి వెంకటేశ్వర్లు గౌడ్,నర్సంపేట, నల్లబెల్లి, ఖానాపురం మండలాల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్, పెరుమాండ్ల రాజు కుమార్ గౌడ్, మేరుగు గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామడుగు బ్రిడ్జిని అతి త్వరలో ప్రారంభిస్తాం



**మేడిపల్లి సత్యం**

**రామడుగు, నేటిధాత్రి :** కరీంనగర్ జిల్లా రామడుగు వాగుపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జిని చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యంతో నాలుగు మండలాల రాకపోకలకు నిలయంగా మారిన రామడుగు బ్రిడ్జి నిర్లక్ష్యానికి గురైందని, రామడుగు మండల అధికారులతో కలిసి బ్రిడ్జి యొక్క భూనిర్వాసిత రైతులతో మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో మీకు న్యాయం చేస్తూ మీకు రావలసిన పరిహారం వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటూ, రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తక్షణమే నూతన బ్రిడ్జిపై నుంచి ప్రజలందరికీ వెసులుబాటు అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎస్సై సురేందర్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్, రామడుగు మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, వెలిచాల మాజీ సర్పంచ్ వీర్ల నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, ఆడెపు రంగన్న, ములుగు రాజశేఖర్ గౌడ్, తడగొండ హన్మంతు, నర్సింగ్ బాబు, మామిడాల నాగరాజు, బాపురాజ్, తడగొండ లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ టెన్త్, ఇంటర్ పేద విద్యార్థులకు వరం

**ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శంకరరావు.**



**చిట్యాల, నేటిధాత్రి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెగ్యులర్ చదువు తోపాటు సరి సమానంగా ఉండే ఓపెన్ టెన్త్ ఇంటర్ చదివే విద్యార్థులకు వెసులుబాటును ప్రభుత్వం కల్పించిందని దానికి సంబంధించిన పోస్టర్ను ఉమ్మడి వరంగల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ మురాల శంకర్రావు గురువారం రోజున పోస్టర్ను ఆవిష్కరించారు, ఆయన మాట్లాడుతూ ఎవరైతే పిల్లలు బడి మధ్యలో మానేసి ఇంటి వద్ద ఉండే వారికి దీనిని సువర్ణ అవకాశంగా భావించి ఓపెన్ ఇంటర్ మరియు 10వ తరగతి కోర్సులలో అడ్మిషన్ పొందగలరని చిట్యాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్కు తెలుపగలరు, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రామ్ రఘుపతి మాట్లాడుతూ ఓపెన్ టెన్త్ ఇంటర్ పేద విద్యార్థులకు ఒక వర మని మాట్లాడడం జరిగింది. ఓపెన్ టెన్త్లో అడ్మిషన్ కావడానికి 14 సంవత్సరాలు నిండి ఉండాలి పాఠశాల టిసి కలిగి ఉండాలి ఓపెన్ ఇంటర్లో అడ్మిషన్ కావడానికి పదవ తరగతి పాసైన మెమో ఆధార్ కార్డు కుల ధృవీకరణ పత్రంతో రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని వచ్చి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిట్యాల లో జాయిన్ కాగలరని వారు కోరారు వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ బుర్ర సదయ్య ఓపెన్ స్కూల్ కోఆర్డినే టర్ జెడ్పిహెచ్ఎస్ చిట్యాల 9490005525 ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**సీసీ రోడ్డుపనులను ప్రారంభించిన పీసీసీ సభ్యుడు రంజిత్ రెడ్డి**



**నెక్కొండ, నేటిధాత్రి:**
మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎస్డిఎఫ్ నిధుల నుండి 4 లక్షల రూపాయలు సీసీ రోడ్డును మంజూరు చేయగా రోడ్డు పనులను టీపిసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పనులను ప్రారంభించారు. అనంతరం రంజిత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రతి గ్రామం పై కావలసిన అభివృద్ధిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నారని ప్రతి గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ ,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరు సాయి కృష్ణ ,కెవి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు , కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు గై లక్ష్మణ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమన్న ,పడాల రవి బొడ్డుపల్లి యాదగిరి రాజేందర్ కన్నె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచార సంఘటనపై సీఎం తక్షణమే రాజీనామా చేయాలి

**పాలకుర్తి విజయ్ కుమార్**



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :** నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న నేటికీ మహిళలపై అత్యాచారాలు దాడులు మైనర్ బాలికలపై అత్యాచారాలు దళిత గిరిజన మహిళలపై దాడులు అత్యాచారాలు నేటికీ పెరిగిపోవడం చాలా బాధాకరం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్న తరుణంలో మహిళలకు రక్షణ లేకుండా పోవడం అత్యాచారాలు దాడులు మైనర్ బాలికలపై అత్యాచారాలు మంగళవారం హైదరాబాదులోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది ఒక యువకుడు మైనర్ బాలికపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడినాడు ఈక్రమంలో ఆ బాలిక గర్భం దాల్చడంతో యువకుడు గుట్టుచప్పుడు కాకుండా గర్భాశ్రమం చేయించాడు ఈ విషయం బయటికి పొక్కడంతో బాలిక తల్లిదండ్రులతో రాజీ ప్రయత్నం చేశాడు బాలికల శీలానికి వెలకట్టాడు బాలిక కుటుంబ సభ్యులు డబ్బుకు లొంగకుండా పోలీసులను ఆశ్రయించారు నిందితుడు పై శంషాబాద్ పోలీస్ పోక్సో ఆక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ తొమ్మిది నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేపట్టిన నాటి నుండి మహిళలకు రక్షణ లేకపోవడం చాలా బాధాకరం భారతదేశంలో అతిపెద్ద నగరమైన తెలంగాణ రాజధాని హైదరాబాదులో కూడా అల్లర్లు, మర్డర్లు, మాన భంగాలు, దొంగతనాలు, రౌడీయిజం రాజ్యమేలుతుంటే నేటికి కూడా తెలంగాణ రాష్ట్రానికి హోం మంత్రికి లేకపోవడం సిగ్గుచేటు ఇకనైనా ఆలస్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి తెలంగాణ రాష్ట్రానికి హోంశాఖ మంత్రిని నియమించాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు పూర్తి బాధ్యతగా వహిస్తూ తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు గడుస్తున్న మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్న రక్షణ లేకపోవడం చాలా బాధాకరంగా ఉంది రాష్ట్రంలో దళిత గిరిజన మహిళలపై దాడులు అత్యాచారాలు కోకొల్లలుగా జరుగుతున్నాయి మహిళా చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ చైర్మన్ని నియమించి అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్తో పాటు తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కూడా నియమించాలన్నారు.

# మెట్రోస్టేషన్లలో పెయిడ్ పార్కింగ్పై ఎల్అండ్టీ కీలక ప్రకటన..!

**డెస్క్, నేటిధాత్రి:** మెట్రోస్టేషన్లలో పెయిడ్ పార్కింగ్పై ఎల్అండ్టీ బుధవారం కీలక ప్రకటన చేసింది. ఈ నెల 25 నుంచి నాగోల్ మెట్రో స్టేషన్లో వాహనాల పార్కింగ్కు ఫీజును వసూలు చేయనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి మియాపూర్ మెట్రోస్టేషన్లో పార్కింగ్కు ఫీజులు వసూలు చేయనున్నట్లు చెప్పింది. ఎల్అండ్టీ బుధవారం పైలట్ రన్గా నాగోల్ మెట్రోస్టేషన్లో పెయిడ్ పార్కింగ్ను అమలు చేసింది. అయితే, పార్కింగ్ ప్రదేశాల్లో మెరుగైన సౌకర్యాల కోసమే పెయిడ్ పార్కింగ్ను అమలులోకి తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు ప్రయాణికుల సౌకర్యార్థం మెట్రోస్టేషన్లలో పార్కింగ్ ఫీజుల బోర్డులను ప్రదర్శించింది. అయితే, ఎల్అండ్టీ నిర్ణయంపై ప్రయాణికుల నుంచి నిరసన వ్యక్తమవుతున్నది. ప్రభుత్వ భూముల్లో పార్కింగ్కు ఎందుకు వసూలు చేస్తున్నారని పలువురు ప్రయాణికులు ప్రశ్నించారు. టికెట్ చార్జీల పెంపు, పార్కింగ్ ఫీజుల వసూలుకు వ్యతిరేకంగా నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ప్రయాణికులు నిరసన తెలిపారు. టికెట్ల పెంపును వెనక్కి తీసుకొని.. ఫ్రీ పార్కింగ్ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. మరో వైపు ఇదిలా ఉండగా.. ఇప్పటి వరకు నాగోల్, మియాపూర్ మెట్రో స్టేషన్ల వద్ద ఉచిత పార్కింగ్ కొనసాగగా.. దాన్ని ఎత్తివేస్తున్నట్లు ఎల్అండ్టీ ప్రకటించింది. ఇప్పటికే మిగతా స్టేషన్ల పరిధిలో హెచ్ఎంఆర్, ఎల్అండ్టీ పెయిర్ పార్కింగ్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. ప్రస్తుతం 40 స్టేషన్ల పరిధిలో పార్కింగ్ సదుపాయం ఉన్నది.

# మూడు రోజుల్లో అక్రమ నిర్మాణాలు తొలగించాలి

- 100 ఫీట్ల వెడల్పుతో రోడ్డు మార్కింగ్.
- దుకాణాల యాజమాన్యాలకు నోటీసులు.
- దుగ్గొండి ఎంపీడీఓ అరుంధతి..



**నర్సంపేట, నేటిధాత్రి :**
వరంగల్ – నర్సంపేట ప్రధాన రహదారి గల దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో దుకాణాల యాజమాన్యాలు రొడ్డును ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్న క్రమంలో ఆ అక్రమ నిర్మాణాలను మరో మూడు రోజుల్లో తొలగించాలని దుగ్గొండి మండల అభివృద్ధి అధికారిని డాక్టర్ ఎల్ అరుంధతి పేర్కొన్నారు. గ్రామంలో ఆర్ అండ్ బీ ప్రధాన రహదారికి ఇరువైపులా కొందరు వివిధ రకాల దుకాణాల యాజమానులు వ్యాపారాలకు సంబంధించిన అక్రమ నిర్మాణాలు చేపట్టగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుదవారం రోడ్డు వెడల్పు కార్యక్రమం కింద షాప్ యజమానులకు నోటీసులు జారీ చేశారు. అలాగే మైక్ ద్వారా సమాచారం చెప్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 100 ఫీట్ల ఆర్ అండ్ బీ రోడ్డును కొందరు వ్యాపారులు అక్రమించుకున్నారని తెలిపారు. దీంతో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోడ్డును ఆక్రమించుకున్న యాజమాన్యాలకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే రోడ్డు మధ్యనుండి ఇరువైపల 50 ఫీట్ల చొప్పున మొత్తం 100 ఫీట్లకు మార్కింగ్ ఇచ్చినట్లు వాటిలో రోడ్డును అక్రమించున్న వారు మూడు రోజుల్లో తొలగించాలని హెచ్చరికలు జారీ చేసినట్లు ఎంపీడీఓ అరుంధతి తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మోడం శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నూనె వేణు, ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభానికి చర్యలు

**ఆసుపత్రిలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు ప్రారంభానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. నూతనంగా నిర్మించిన జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో సమకూర్చిన పరికరాలను కలెక్టర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌళిక వసతులు, పరికరాలు సమకూర్చుకొని వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్, మెంటర్ డాక్టర్ రాంకుమార్ రెడ్డి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ గోపాల్,తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

# డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ను వెంటనే ఆమోదించాలి

**సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి :**
నల్లగొండ జిల్లాలో చామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డి0డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు మా పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు .
బుధవారం గట్టుప్పల మండల కేంద్రంలో గట్టుప్పల, చండూరు మండలాల ఉమ్మడి మండల కమిటీ సమావేశం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి గొట్టిముక్కుల చింతపల్లి లక్ష్మణాపురం శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా ఈ మునుగోడు దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగిన కీలకమైన డి పి ఆర్ ను ఆమోదించకపోవడం అట్లాగే సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డిపిఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సిపిఎం దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. డిండి ఎత్తిపోతల పథకం సాధన కోసం కొనసాగింపుగా తక్షణమే ఈ కింది కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఆగస్టు 12 నుండి 19 వరకు గ్రామాల వారిగా సంతకాల సేకరణ చేపట్టాలని ఆయన కార్యకర్తలను కోరారు. ఆగస్టు 20 నుండి 26 వరకు మండల కేంద్రాలలో తహసిల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయాలని సెప్టెంబర్ 2న సేకరించిన సంతకాల ను తీసుకొని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శికర్నాటి మల్లేశం, చండూరు సిపిఎం మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్, మండలాల నాయకులు పగిళ్ల శ్రీను, పడసబోయిన యాదగిరి, కకునూరి నగేష్, టేకుమట్లకృష్ణ, కొత్తపల్లి నరసింహ,పెదగాని నరసింహ, గుంటోజు విశ్వనాథం, పసుపుల చెన్నయ్య,కర్నాటి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 15-08-2024 నేటిధాత్రి

## పాలేరు నియోజకవర్గ రైతు సోదరులకు
# మంత్రి పొంగులేటి పిలుపు



**ఖమ్మం జిల్లా, నేటిధాత్రి :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా ఈనెల 15న రెండు లక్షల వరకు రుణం తీసుకున్న రైతు సోదరుల రుణమాఫీ ప్రక్రియ మొదలు కానుంది. వైరా నియోజకవర్గం వేదికగా జరిగే ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో సీఎం సభకు పాలేరు నియోజకవర్గానికి చెందిన రైతు సోదరులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. రైతు సోదరులతో పాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి కోరారు.

## చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన అధ్యక్షుడిగా గెలిపించండి

### బత్తుల సాయి ప్రియన్ యాదవ్



**చెన్నూరు, నేటిధాత్రి :**
చెన్నూరు నియోజకవర్గం కాంగ్రెస్ యువజన అధ్యక్షునిగా బత్తుల సాయి ప్రియన్ యాదవ్ పోటీ చేస్తున్నానని తెలిపారు. 18 నుండి 35 సంవత్సరాల యువతీ యువకులు ఐవైసీ యాప్ ద్వారా ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రియన్ యాదవ్ మాట్లాడుతూ మొదటినుండి కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా, యువజన నాయకుడిగా పనిచేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం చాలా కృషి చేశానని చెప్పారు.అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి పథకాలు అందివ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అర్హత కలిగిన వారికి ఉద్యోగం కల్పించేలా కృషి చేశానని, చెన్నూర్ నియోజకవర్గం యువతరం అభివృద్ధి కోసం ,ఇంకా ఏదైనా సమస్యలు ఉన్న పరిష్కారం చేయడానికి ముందుండి పోరాడతానని తెలియజేశారు. అలాగే ఆగస్ట్ 14 నుండి సెప్టెంబర్ 14 వరకు ఓటింగ్ ఉంటుందని మీ అమూల్యమైన ఓటు వేసి చెన్నూర్ నియోజకవర్గం యువజన అధ్యక్షునిగా గెలిపించాలని యువతను కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ దీపక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రోగులతో ఆసుపత్రిలో అందిస్తున్న వైద్యం గురించి ఆరా తీసిన కలెక్టర్. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని,టెస్టులకు పంపితే మూడు నాలుగు రోజులకు వస్తున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన రోగులు వారి కుటుంబ సభ్యులు.

## మార్కెట్ చైర్మన్‌కు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల అభినందనలు



**నర్సంపేట, నేటిధాత్రి :**
నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గా భాద్యతలు తీసుకున్న పాలాయి శ్రీనివాస్‌ను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలసి పూల బోకే అందించి శాలువాలతో సత్కరించి అభినందించారు.
ఛైర్మెన్ శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛందసంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల మండలి అధ్యక్షులు గిరిగాని సుదర్శన్ గౌడ్,ఏఎస్ఆర్ సేవా స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్,స్వయం కృషి స్వచ్ఛంద సంస్థ బాధ్యుడు,బెజ్జంకి ప్రభాకర్, ఛాయా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కోట డేవిడ్,జిల్లా వినియోగదారుల మండలి సభ్యుడు నాగెల్లి
సారంగం,నర్సంపేట మెడికల్ షాప్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ తంగెళ్ళ రవికాంత్,,స్వచ్ఛంద సంస్థల సభ్యులు చారి,వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థుల తో హర్ ఘర్ తిరంగా ర్యాలీ



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా పట్టుకుని హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జైపూర్ మండల్ బిజెపి అధ్యక్షుడు దూట రాజ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎవరు ఏ పార్టీలో ఉన్న రాజకీయాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా దేశవ్యాప్తంగా ఆగస్టు 15 జరగబోయే జాతీయ జెండా ఆవిష్కరణ జరుపుకోవాలని అన్నారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అనే నినాదం అందరిలో నింపాలని కోరారు. ఈ స్వేచ్ఛ కోసం స్వాతంత్రం కోసం ఎందరో అమరవీరులు ప్రాణ త్యాగాలు చేసి సాధించి తెచ్చారు అనే విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలని ఉపాధ్యాయులని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి మోర్చా అధ్యక్షులు వేముల తిరుపతి గౌడ్, బి జె వై ఎమ్ జైపూర్ మండల్ అధ్యక్షులు మలికొండ వెంకటేష్, ఎమ్మార్పీఎస్ జైపూర్ మండల్ అధ్యక్షుడు రామగిరి రాము మాదిగ, ఎస్సీ మోర్చ అధ్యక్షులు సెగ్యం సంతు, బిజెపి జైపూర్ మండల్ సెక్రెటరీ నాకు దారి కుమారస్వామి, ప్యాగ మొగలి, బిసి జనరల్ సెక్రెటరీ వేముల రమేష్, సంకిలం ప్రవీణ్ సాయి, రమేష్, ప్యాగా లవ కుమార్, ప్యాగా చందు, సెగ్గం రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన రేషన్ డీలర్ల అసోసియేషన్



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంట మండల నూతన తహసి ల్దార్ గా ఇటీవల రమేష్ బాబు బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు . బుధవారం పట్టణ, రూరల్ రేషన్ డీలర్ల అసోసియే షన్ అధ్యక్షు లు మొలుగూరి మొగిలి, పంజాల లింగమూర్తి ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ను శా లువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్లు రాజకుమారి, ఉమాదేవి, కే పద్మ ,రాజమణి, ప్రభాకర్, శ్రీదేవి, సరళ, జయలక్ష్మి ,సమ్మయ్య ,మొగిలి, రాజు, అయిత దయాకర్ ,సుప్రియ, వెంకటేశ్వర్లు, రమాదేవి, మీర్జా మోయిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా పర్యటన చేసిన ఎమ్మెల్యే



**భద్రాచలం, నేటిధాత్రి :**
**దుమ్ముగూడెం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అకస్మాత్తుగా పర్యటన** చేసిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే నిధులు మంజూరు వారికి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ , సబ్ ఇన్స్పెక్టర్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ కృష్ణవేణి కళాశాల సిబ్బంది కెడిపి వరరాజు, వై మల్లికార్జు నరావు, పి శ్రీనివాసరావు, డి రామకృష్ణ, ఎం శ్రీనివాసరావు, మండల జడ్పీటీసి తెల్లం సీతమ్మ నాయకులు సాంబా శివరావు, బత్తుల శోభన్, తోట రమేష్, కొడి చంటి, రంజీత్ %జుశ% ఎంపీటీసీ తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలి

### సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం



**నల్లగొండ జిల్లా, నేటిధాత్రి:**
కేరళ రాష్ట్రంలో సంభవించిన వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండశ్రీశైలం డిమాండ్ చేశారు. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ లో ఇటీవల సంభవించిన వరదల కారణంగా కొండ చరియలు విరిగిపడ్డ ఘటనలో వందలాది మంది ప్రజలు మృత్యువాత పడ్డారని, వేలాదిమంది నిరాశ్రయులు అయినా బాధితులకు అండగా నిలవాలని సిపిఎం గట్టుప్పల మండల కమిటీ ఆధ్వర్యంలో బాధితులకు నిధి సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోసిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, చాపల మారయ్య,సిపిఎం చండూరుమండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, గట్టుపల మండల నాయకులుపెద్దగాని నరసింహ, కర్నాటి తుకారం,కర్నాటి యాదగిరి, బుచ్చిరెడ్డి, పసుపుల చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న నిత్య జనగణమన

- నిత్య జనగణమన నిర్వహించడం జరిగింది
- మొట్టమొదటిగా శ్రీకారం చుట్టినటువంటి సిఐ ప్రశాంత్ రెడ్డి



**జమ్మికుంట, నేటిధాత్రి :**
జమ్మికుంటలో 15వ ఆగస్టు 2017న చేపట్టిన నిత్య జనగణమన ఈరోజుతో ఏడు సంవత్సరాలు పూర్తికానుంది దేశంలోనే మొట్టమొదటి సారిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో నిత్య జనగణమనకు అప్పటి జమ్మికుంట సిఐ ప్రశాంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు తర్వాత సిఐ సృజన్ రెడ్డి, స్వల్ప వ్యవధిలో ఉన్న సిఐ రమేష్, సిఐ రామచంద్ర రావు, ఎలక్షన్ కాలంలో బదిలీపై వచ్చిన తిరుమల్ సిఐ, బర్పాటి రమేష్ సిఐ, ప్రస్తుత సీఐ రవికుమార్ ,ఏడుగురు సిఐలు ఏడు సంవత్సరాలు నిరంతరంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించినారు ప్రతిరోజు ఉదయం 8 గంటలకు జనగణమన అధినాయక జయ అంటూ జమ్మికుంట వీధులన్నీ దేశభక్తితో ఈరోజు వరకు మారుమోగుతున్నాయి ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రజలకు నాయకులకు విశ్లేషకులు అభినందిస్తున్నారు.

## ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటా

- కార్యకర్తల ను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు
- కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట నేటిధాత్రి
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటామని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మంగపేట మండల అధ్యక్షులు పార్టీ కుదుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందానాయక్ పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసి మండలంలో పలు గ్రామంలో పర్యటించారు. మంగపేట మండలంలో బోర్ నర్సాపూర్, కమలాపురం,కొత్తపేట, రమణక్కపేట, పాలయిగూడెం, వాడగూడెం గ్రామాలకు చెందిన బాధితులకు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు సుమారు మొత్తం 2,34 000 =(రెండు లక్షల ముప్పైనాలుగు వేల) రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ గౌరవ కెసిఆర్ , తెలంగాణలో అనేక సంక్షేమ పథకాలు పెద ప్రజలకు అందజేశారని అన్నారు, కాళేశ్వరం లాంటి ప్రాజెక్టు మహా అద్భుతమని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం, చేస్తున్న, అసత్య ప్రచారాలు తెలంగాణ ప్రజలు నమ్మరు అని అన్నారు,, బిఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని వారికి ఏ కష్టం వచ్చినా ఆ కుటుంబానికి అండగా ఉంటానని ఏ కార్యకర్త కూడా అదేయ పడకూడదని అని రాబోవు కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు, అలాగే ఇటీవలే మృతి చెందిన బీఆర్ఎస్ పార్టీ రాజుపేట గ్రామ కమిటీ నాయకులు వనుకూరి ప్రవీణ్ కుమార్, ఇటీవలే మృతి చెందగా దశదిన కర్మలకు హాజరై చిత్ర పటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చరు, అలాగే రాజుపేట గ్రామానికి చెందిన ఆర్ ఎం పీ డాక్టర్ కరీవర్ధన్ ఇటీవలే అనారోగ్యం గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు ,ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పి ఎ సి ఎస్ చైర్మన్ తోట రమేష్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ సిద్దశెట్టి లక్ష్మణ్ రావు , జిల్లా నాయకులు, కాకులమర్రి ప్రదీప్ రావు,కూర్బన్ ఆలీ, రాజేందర్, కర్రీ శ్యాంబాబు, మహిళా మండల అధ్యక్షురాలు, గోస్కుల లక్ష్మి, పార్వతి, గ్రామ కమిటీ అధ్యక్షులు, నూనె లింగయ్య, తుక్కని శ్రీనివాస్, రావుల రమణ, రొడ్డ సుదర్శన్,చదలవాడ సాంబశివరావు, రూప భద్రయ్య, మైనార్టీ మండల అధ్యక్షులు ఆఫ్జల్ , పార్టీ శ్రేణులు, చల్లగురుగుల తిరుపతి ,బుట్టో, అయూబ్, అన్వర్,రవీందర్, నాగేశ్వరావు టోపీ,గంగుల శ్రీను,కర్రీ శ్రీను, రాయసాహెబ్, హుసేన్, మాడి శోభన్, కేషన్, సురేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి, గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్, మూగల రాము, బియ్యని శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అండగా ఉంటా

- బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**వీణవంక కరీంనగర్ జిల్లా, నేటిధాత్రి:**
హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూర్, కల్ నర్సింగాపూర్, వల్బాపూర్, కనగర్తి, బేతిగల్, కిష్టంపేట లక్ష్మక్కపల్లి గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ ఈ సందర్భంగా మాట్లాడుతూ... వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎం ఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా గడపగడపకు తిరుగుతూ చెక్కుల పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్, ఎంపీపీ రేణుక, తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ లు ,మాజీ సర్పంచులు ఎంపీటీసీలతో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై హింసను వ్యతిరేకిస్తూ నిరసన సభ




**హనుమకొండ, నేటిధాత్రి :**
బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగు తున్న హింసను వ్యతిరేకిస్తూ హిందూ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవా రం ఉదయం హనుమకొండ చౌరస్తాలో నిరసన సభ జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో నగరం నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా హిందూ సంర క్షణ సమితి అధ్యక్షుడు బూర రామచం దర్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశంపై మొదలైన నిరసన అదుపుతప్పి మతవిద్వేషంగా రూపు దాల్చి హిందూ వ్యతిరేక మారణకాండగా మారిందని అన్నారు. మానవత్వం చాయలు ఏమాత్రం లేని చాందసవా దులు హిందువులపై దాడులు చేస్తూ, మహిళలపై అత్యాచారాలు చేస్తూ, మందిరాలను ధ్వంసం చేస్తూ దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రపంచ దేశాలు సంఘటితమై బంగ్లాదేశ్ లోని హిందువులను రక్షించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాతంగి రమేష్ బాబు, న్యాయవాదులు సహోదర్ రెడ్డి, చామర్తి ప్రభాకర్ రావు, సురేష్, అల్లం మల్లికార్జున్ రావు, మల్లారెడ్డి, అర్చనపల్లి విద్యాసాగర్, విద్యావేత్తలు తక్కల్ల పల్లి బుచ్చిబాబు, డాక్టర్ సుధీర్ ఆర్య, గందె కృష్ణ, నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వివిధ సంఘాల ప్రతినిధులతో పాటు పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిదర్శనం ప్రభుత్వ ఆసుపత్రి

- ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష పరికరాలు పనిచేయని వైనం
- సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్(ప్రజా పంథా) పార్టీ డివిజన్ నాయకుడు కొండా చరణ్




**భద్రాచలం, నేటిధాత్రి :**
చర్ల మండలంలో కామ్రేడ్ డీవీకే భవన్లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ చర్ల మండలం కమిటీ సమావేశం కామ్రేడ్ పూజారి సామ్రాజ్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండలంలోని ప్రభుత్వ ఆస్పత్రిలోనీ పాడైపోయిన రక్త పరీక్ష కేంద్రాలు బాగు చేసి పనిలో పెట్టాలని అన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్నది వర్షాకాలం వరదల సమయం ఇలాంటి పరిస్థితుల్లో అనివార్యంగా గ్రామాలు అపరిశుభ్రంగా ఉంటాయని దాని కారణంగా ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉందని సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని డెంగ్యూ మలేరియా చికెన్ గునియా వంటి విష జ్వరాలు కూడా ప్రజలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇట్లాంటి సందర్భంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త పరీక్ష పరికరాలు పనులు లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ప్రజల ఆరోగ్యల పట్ల పేద ప్రజలకు వైద్యాన్ని అందించడం పట్ల వైద్యాధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదు అని అన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన ఈక్విప్మెంట్ లేక సరిపడా వైద్య సిబ్బంది లేక ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందరిని ద్రాక్షగా మిగిలిపోయిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చర్ల సత్యనారాయణపురం కొయ్యూరు ఆసుపత్రుల్లో రక్త పరీక్ష పరికరాలు సక్రమంగా పనిచేయక పోవడం వల్ల పేద ప్రజలు ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాల వద్దకు వెళ్లి పరీక్ష చేయించుకోవాల్సినటువంటి పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. దాని కారణంగా పేద ప్రజలు ఆర్థిక నష్టానికి గురవుతున్నారని అన్నారు. ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలను నడుపుతున్న వారు పేదలని దృష్టిలో ఉంచుకొని రక్త పరీక్షలు చేయడానికి తీసుకుంటున్న ఫీజులను తగ్గించాలని పేద ప్రజలకు అందుబాటులో రేట్లు ఉంచాలని కోరారు ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంలోని ప్రజలకు ప్రభుత్వ వైద్యాన్ని సంపూర్ణంగా నాణ్యంగా అందించడంలో అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దృష్టి పెట్టి ఉన్నతాధికారులు దృష్టి పెట్టి ఖచ్చితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయకుండా ఉన్న రక్త పరీక్ష పరికరాలను బాగు చేసి పేద ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఈ సమస్యపై యావత్తు మండల ప్రజానీకాన్ని ఏకం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ పాలెం చుక్కయ్య లక్ష్మీ చెన్నం మోహన్ మెహమదా పార్టీ నాయకులు పురిటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ర్యాలీ



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి :**
తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఈరోజు భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు తంగళ్ళపల్లి మండలం అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ హర్ ఘర్.తీరంగా కార్యక్రమంలో భాగంగా తంగళ్ళపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండా ర్యాలీ తీయడం జరిగింది ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీధర్ రావు మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని కోరుతూ జెడ్పి స్కూల్ విద్యార్థులతో మండల కేంద్రంలోని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించడం జరిగిందని మన ప్రధాన నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఇట్టి కార్యక్రమం చేయడంతో పాటు రేపు జరిగే జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మండలంలో ప్రతి గ్రామంలో ప్రజలు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి కాళీ చరణ్ మండల ఉపాధ్యక్షుడు ఇటికల రాజు ఇటికల మహేందర్ మేకల సురేష్ ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు ప్రశాంత్ బీజేవైఎం మండల అధ్యక్షులు కోసిని వినయ్ మహిళా అధ్యక్షురాలు కూడా భవిత సోషల్ మీడియా అరుణ్ నాగుల శ్రీనివాస్ కిషన్ రెడ్డి ఆశీర్వాద్ గుర్రం రంజిత్ జీవన్ రెడ్డి తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి మాజీ సర్పంచ్ మరియు పార్టీలకతీతంగా నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఇట్టి ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గోదావరిఖని బస్సు పునరుద్ధరణ



**ముత్తారం, నేటిధాత్రి :**
గోదావరిఖని డిపో బస్సు అడవి శ్రీరాంపూర్ నుండి గోదావరిఖని వెళ్లే బస్సు గత కొన్ని రోజుల నుంచి అనివార్య కారణాలవల్ల బందు కావడం జరిగింది ఈ సమస్యను గ్రామ ప్రజలు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అడవి శ్రీరాంపూర్ మాజీ తాజా ఎంపీటీసీ దొడ్డ బాలాజీ గీతారాణి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు అడవి శ్రీరాంపూర్ బస్సు గతంలో లాగా నడపాలని ఆదేశించడంతో గతంలో ఏ సమయాల్లో బస్సు నడిచిందో అదే సమయంలో మళ్ళీ యధావిధిగా బస్సు నడుస్తుందని తెలిపారు ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు కి అడవి శ్రీరాంపూర్ గ్రామ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు దొడ్డ బాలాజీ గీతా రాణి తెలియచేసారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడికార్డ్ ల పంపిణీ

**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మల్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా పాఠశాలలో చేరిన 6 వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవానమితి మల్యాల వారు ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఆధ్వర్యంలో టై, బెల్ట్, ఐడికార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో చేరిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్, ఐడికార్డ్ లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అమర్ నాథ్, రవీందర్, తిరుపతి, లావణ్య, స్వర్ణలత, మమత లావణ్య స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాటి సుధాకర్,పంచెరుపుల దివ్యసాగర్, దుర్శెట్టి రాజు, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ జెండాతో 3000 మంది విద్యార్థులు ర్యాలీ

**భూపాలపల్లి, నేటిధాత్రి:**
78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ భూపాలపల్లి నగర శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సుమారు 500 మీటర్ల జాతీయ జెండాతో 3000 మంది విద్యార్థిని విద్యార్థులు తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం భూపాలపల్లి జిల్లా నగర కార్యదర్శి గంట కిరణ్ మాట్లాడుతూ దేశంలోనే జాతీయ భావన కలిగి ఉన్న దేశభక్తిని నింపే ఏకైక స్టూడెంట్ యూనియన్ ఏబీవీపీ అన్నారు. స్వాతంత్రం కోసం అమరులైన అమరవీరుల చరిత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా కన్వీనర్ నక్క శివాజీ విభాగ హాస్టల్స్ కన్వీనర్ గుజ్జుల ప్రేమ్ కుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంబాడి తరుణ్ నగర కార్యదర్శి గంట కిరణ్ మై మహాదేవపూర్ నగర్ కార్యదర్శిపేట సాయి గోగుల కృష్ణ జూకంటి రవితేజ పసుపుల విష్ణు వరుణ్ ఆకాష్ రాజ్ కుమార్ సాయి అనుదీప్ భగత్ మోదలగు కార్యకర్తలు పాల్గొన్నారు



# తెలంగాణ రైతాంగానికి శుభవార్త
# రేపే మూడో విడత రైతు రుణమాఫీ

▶▶ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు

**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని సవాల్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి అన్నట్లుగానే రేపు మూడో విడత రైతు రుణమాఫీ ప్రారంభించనున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలినేని లింగారావు అన్నారు. బుధవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ చరిత్రలోనే 32.50 లక్షల మంది రైతులకు రుణ విముక్తి కల్పించేందుకు రూ.31 వేల కోట్లు కేటాయించి తెలంగాణ ప్రభుత్వం రికార్డు సృష్టించిందన్నారు. మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న 11,14,412 మంది రైతులకు రూ.6034.97 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇక రెండో విడత కింద రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలు తీసుకున్న దాదాపు 6,40,823 మంది రైతుల రుణాలు రూ.6190.01 కోట్ల రూపాయలను రైతుల బ్యాంక్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందన్నారు. మూడో విడతలో లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుందని, ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి రేపు ఖమ్మం జిల్లా వైరా మండలంలో ప్రారంభిస్తారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి..రైతుల మోములో చిరునవ్వులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అన్నదాతను అరిగోస పెట్టిన బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో నామా రూపాలు లేకుండా పోతుందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజెపి పార్టీకి తెలంగాణలో మనుగడ అసాధ్యమన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడికార్డ్ ల పంపిణీ



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం మల్యాల గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొత్తగా పాఠశాలలో చేరిన 6 వ తరగతి చదువుతున్న 40 మంది విద్యార్థిని విద్యార్థులకు స్వామి వివేకానంద సేవాసమితి మల్యాల వారు ప్రధానోపాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఆధ్వర్యంలో టై, బెల్ట్, ఐడికార్డ్స్ అందించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద సేవ సమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో చేరిన ఆరవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా టై,బెల్ట్, ఐడికార్డ్ లను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీ శరత్ చంద్ర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అమర్ నాథ్, రవీందర్, తిరుపతి, లావణ్య, స్వర్ణలత, మమత లావణ్య స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు పాటి సుధాకర్,పంచెరుపుల దివ్యసాగర్, దుర్శెట్టి రాజు, మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్ కొరకు పోస్టర్ విష్కరణ కార్యక్రమం

**ముత్తారం, నేటిధాత్రి:**
జిల్లా విద్యాధికారి మాధవి, ఓపెన్ టెన్త్ మరియు ఇంటర్ అడ్మిషన్స్ మొదలైన సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసినట్లు ప్రకటన ద్వారా తెలిపారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ విధానంలో టెన్త్ మరియు ఇంటర్ చదవడానికి 2024-2025 విద్యా సంవత్సరానికి అడ్మిషన్స్ ఈనెల 8వ తేదీ నుండి మొదలైనట్లు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేశారు విద్యాధికారి మాధవి ఈ సందర్భంగా మాట్లాడుతూ స్కూల్ మధ్యలో మానేసిన వారికి, 10వ తరగతి ఫెయిల్ అయి, 14 సంవత్సరాలు నిండిన వారికి పదో తరగతి, ఇంటర్, చదువుకునే అవకాశం ఓపెన్ స్కూల్ ద్వారా ఫీజు చెల్లించి పరీక్షలు వ్రాసే అవకాశం ఉన్నది కనుక ఈ అవకాశాన్ని. 15 సంవత్సరాలు పూర్తి అయినవరు పదవ తరగతి పరీక్షలకు అర్హులు, పదవ తరగతి పూర్తి అయిన వారూ ఇంటర్మీడియట్ లో ఫెయిల్ అయిన వారికి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉన్నట్లు ఈనెల 8వ తేదీ నుంచి చివరి తేదీ సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవడానికి అవకాశం ఉంది ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హులైన వారు వినియోగించుకోవాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యాధికారి మాధవి, తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, ప్రగతి హై స్కూల్ సెంటినరీ కాలనీ ఏ.ఐ. కోఆర్డినేటర్ అబ్బు కేశవరెడ్డి, పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేసి తెలిపారు..



## ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

▶▶ శివమెత్తిన శివసత్తులు.

▶▶ అమ్మవారి వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన పూజారి ప్రవీణ్.



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మండలంలోని పలు గ్రామాలలో శ్రావణమాసం ముగుస్తున్న సందర్భంగా బుధవారం మండల ప్రజలు బద్ది పోచమ్మ బోనాల పండుగలను అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో పూజారి ప్రవీణ్ ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాల , డిజె సౌండ్స్ మధ్య అమ్మవారి వేషాధరణంతో అలంకరించుకొని శివ సత్తులతో కలిసి నృత్య ప్రదర్శన చేయగా పలువురు భక్తులు ఆసక్తిగా తిలకించారు అనంతరం పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు సమర్పించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండి పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో మండల ప్రజలందరూ ఉండాలని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

## కిష్టాపూర్ లో డెంగీ కేసు నమోదు

♦ గ్రామాన్ని పరిశీలించిన మండల అధికారులు



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామంలో ఒక డెంగీ కేసు నమోదు అవడంతో సదరు వ్యక్తిని,ఇంటిని మండల అధికారులు వైద్య సిబ్బందితో పరిశీలించి ఇంటి చుట్టు పక్కల బ్లీచింగ్ పౌడర్ చల్లించి,మురికి కాలువలలో దోమల నివారణ లిక్విడ్ చల్లించారు.వర్షాకాలం వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది.అలాగే గ్రామంలోని రోడ్డు వర్షానికి తెగిపోయి ఇబ్బందులతో గురవుతున్నామని ఎంపీడీవో దృష్టికి గ్రామస్తులు తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎంపీడీవో గ్రామ కార్యదర్శి తో మాట్లాడి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పిల్లల మధ్యాహ్నం భోజనం,విద్యార్థుల హాజరు శాతం,ఆరోగ్యము గురించి అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యనారాయణ గౌడ్,ఎంపీ ఓ శ్రీపతి బాపు రావు,ఆర్ బ్ల్యూఎస్ ఎఈ ఏ. విద్యాసాగర్, కుందారం పి హెచ్ సి డాక్టర్ శ్రావ్య,పంచాయతీ కార్యదర్శి రాకేష్ మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మోటపోతుల సమ్మయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:**
కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లి మండలం వేములపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోటపోతుల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ హన్మకొండలోని అజారా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు బుధవారం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. సమ్మయ్య ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డాక్టర్లకు సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు తక్కళ్లపల్లి రాజు తదితరులు ఉన్నారు.

## బిజెవైఎం ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగ అభియాన్ ర్యాలీ

**నర్సంపేట, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి సూచనలు బీజేవైఎం రాష్ట్ర,జిల్లా ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగ అభియాన్ కార్యక్రమాన్ని నర్సంపేట పట్టణంలో నియోజకవర్గ బీజేవైఎం ఆధ్వర్యంలో తిరంగ యాత్ర అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్ చౌరస్తా వరకు 75 అడుగుల పొడవు గల జాతీయ జెండాతో సుమారు 300 మంది యువత తిరంగ యాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రొఫెసర్ సీతారాం నాయక్,బీజేపీ వరంగల్ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన త్యాగాలను గుర్తు చేస్తూ అలాగే దేశాన్ని ఏకం చేయడానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని దేశం ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని అన్నారు. అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క దృక్పథాన్ని సాకారం చేసే దిశగా దేశాన్ని ప్రధాని నరేంద్ర మోడీ నడిపిస్తున్నారని ప్రతీ ఒక్కరిలో జాతీయ భావం పెంపొందించేందుకు బీజేపీ కృషి చేస్తోందన్నారు. ప్రతీ ఒక్కరు ఆగస్టు 15 న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహ రాములు,జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్,మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, ఎస్టీ మోర్చ జిల్లా అధ్యక్షులు బానోత్ వీరన్న, నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు గౌడ్, మండల అధ్యక్షులు, నర్సంపేట పట్టణ కౌన్సిలర్స్,జిల్లా నాయకులు, సీనియర్ నాయకులు,వివిధ మోర్చల నాయకులు బీజేవైఎం కార్యకర్తలు, విద్యార్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో టీ షర్ట్ పంపిణీ చేసిన

**ముత్తారం, నేటిధాత్రి:**
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు.అనంతరం దొమ్మటి రాజయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు బహుకరిస్తున్న టీ షర్ట్ ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్తిని విద్యార్థులకు టీ షర్టు బహుకరణ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని ఫలితాలలో 10/10 రావడానికి కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దాతలు మాట్లాడుతూ మా నాన్నగారి జ్ఞావకార్థంగా ప్రతి సంవత్సరం ఏదో ఒక పాఠశాలకు మేము అక్కడున్న అవసరాలను మాకు తోచినంత మేరకు చేయడానికి ప్రయత్నిస్తున్నాం అని అందులో భాగంగానే అందరూ సమానంగా ఉండాలని,ఒకే విధమైన యూనిఫామ్ బుధవారం,శనివారం కూడా ఉండాలని కోరుకుంటూ ఈ అడవి శ్రీరాంపూర్ పాఠశాలకు ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఈ సందర్భంగా ఏఎంఓ డాక్టర్ షేక్ మాట్లాడుతూ పిల్లలు పాఠశాలకు, తల్లిదండ్రులకు,గ్రామానికి అదే విధంగా దేశానికి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఓదెలు,దాతలు దొమ్మటి రవి-రజిత,దొమ్మటి వీరయ్య,బ్రజేష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్,పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,వాజిద్ పాషా,విద్యార్థులు పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

♦ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

♦ అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు ప్రతిపాదనలు రూపొందించాలి

♦ ముత్తారంలో మహిళా సంఘాలచే ఏర్పాటు చేసిన మిల్క్ పార్లర్ ప్రారంభం

♦ ముత్తారం మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**ముత్తారం, నేటిధాత్రి:**
ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థుల ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడవి శ్రీరాంపూర్ జడ్పీహెచ్ఎస్ ప్రహరీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ ప్రారంభించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద స్వశక్తి మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు అందజేసి వారి వ్యాపార యూనిట్ల ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీసేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు,పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా 90 వేల రుణం తో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని,దీనినే సమర్థవంతంగా నిర్వహించుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలవాలని అయన సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను వినియోగించుకుంటూ మహిళలు ఆర్థిక స్వలంబ సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత,మండల పంచాయతీ అధికారి బి కిరణ్,పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మీ,ఎడిఎం డి .పద్మ,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:**
తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో వెలసిన ఆంజనేయస్వామి కి ప్రత్యేక పూజలు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో వెలిసిన అంజనేయ స్వామి అనుకున్న కోరిక నెరవేస్తారని ఏదైనా తలుచుకుని కోరుకుంటే నెరవేస్తారని నమ్మకం ఉండడంతో భక్తులు చాలామంది వస్తున్నారు ఈ సందర్భంగా తంగళ్ళపల్లి మండల నాయకులు ప్రత్యేక పూజలు చేసి ఆంజనేయ స్వామిని దర్శించుకున్నామని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరు తిరుపతి నియోజకవర్గ నాయకులు చుక్క రాజశేఖర్ యువజన ఎగుర్ల నాయకులు ప్రశాంత్ మండల నాయకులు నరసింహ గౌడ్ మాజీ సర్పంచ్ సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కాటమయ్య రక్ష కవచం వల్ల ఎలాంటి ప్రాణ హామీ ఉండదు

➤ గీత కార్మికులకు కాటమయ్య రక్ష వినియోగంపై శిక్షణ కార్యక్రమం.

➤ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ.

**నర్సంపేట, నేటిధాత్రి:**
గౌడ కల్లుగీత కార్మికులు తాడిచెట్లెకే క్రమంలో ప్రభుత్వం అందిస్తున్న కాటమయ్య రక్ష కవచల వలన ఎలాంటి ప్రాణహామీ ఉండదని ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ మురళీధర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శంకరయ్య, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ నరేష్ రెడ్డి తెలిపారు.నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలో 33 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్ష వినియోగంపై శిక్షణ కార్యక్రమం బుదవారం నిర్వహించారు.స్థానిక నర్సంపేటలోని సర్వాపురం, ద్వారకపేటలో గల గౌడ కమ్యూనిటీ హాల్ వద్ద వరంగల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని పలు మండలాలకు చెందిన 33 మంది కల్లుగీత కార్మికులకు భద్రత కిట్ల ఐనా కాటమయ్య రక్షాల వినియోగంపై శిక్షణ ఇచ్చారు. శిక్షణా కార్యక్రమంలో ఎక్సైజ్ అసిస్టెంట్ సూపర్డెంట్ మురళీధర్, అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ శంకరయ్య,నర్సంపేట ఎక్సైజ్ సిఐ ఆర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ కలిగీత కార్మికులకు తాడిచేట్లు ఎక్కే క్రమంలో ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్ష కవచాలను అందిస్తున్నదని తెలిపారు.రక్షక కవచాలను ప్రభుత్వం దశలవారీగా పంపిణీ చేస్తుందని ఈ రక్షకవచం వలన కల్లుగీత కార్మికులకు ఎటువంటి ప్రాణాపాయం ఉండదని తెలిపారు.ఈ సందర్భంగా ట్రైనర్లు కల్లు గీత కార్మికులకు రక్షక కవచం వాడే విధానాన్ని గురించి తెలిపారు.ఆ రక్షణ కవచంతో తాడి చెట్టు ఎక్కే విధానాన్ని ప్రయోగత్మకంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ తాళ్లపల్లి నరసయ్య,విష్ణు రాకేష్,స్థానిక గౌడ సంఘం నాయకులు శీలం వీరన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# కమలా హారిస్ గెలిస్తే దేశం నాశనమే

**వాషింగ్టన్, నేటిధాత్రి:**
అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్న కమలా హారిస్‌ను ఒక డమ్మీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. అధ్యక్షుడు జో బైడెన్ కంటే ఆమె అసమర్థురాలు అని అన్నారు. ఆమె గెలిస్తే దేశం నాశనమవుతుందని వ్యాఖ్యానించారు. ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్‌కు సోమవారం ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. కమలా హారిస్ ఒక రాడికల్ లెఫ్ట్ ఉన్మాది అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. పార్టీలో తిరుగుబాటు కారణంగానే డెమొక్రటిక్ అభ్యర్థిగా బైడెన్ స్థానంలో కమలా హారిస్‌ను మార్చారన్న తన ఆరోపణను ట్రంప్ పునరుద్ఘాటించారు. దేశ సరిహద్దు భద్రత విషయంలో హారిస్ ఘోరంగా విఫలయ్యారని, వేలాది మంది దేశంలోకి అక్రమంగా ప్రవేశిస్తున్నారని అన్నారు. బైడెన్-హారిస్ పాలనలో ఓపెన్ బోర్డర్ పాలసీ కారణంగా దేశంలో నేరాలు గణనీయంగా పెరిగాయని విమర్శించారు.

# అంగారకుడిపై నీరు



**న్యూయార్క్, నేటిధాత్రి:**
అంగారక గ్రహంపై నివాసయోగ్యతను గుర్తించేందుకు జరుగుతున్న పరిశోధనల్లో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. జీవుల మనుగడకు కీలకమైన నీటిజాడలను అంగారకగర్భంలో పరిశోధకులు గుర్తించారు. ఈ గ్రహం ఉపరితలానికి 20 కిలోమీటర్ల లోతులో నీటి జాడలు ఉన్నట్టు నాసాకు చెందిన మార్స్ ఇన్‌సైట్ ల్యాండర్ డాటాలో వెల్లడైంది. ఈ ల్యాండర్‌ను 2018లో అంగారక గ్రహంపైకి పంపారు. నాలుగేండ్లుగా ఇది అక్కడి సిస్మిక్ డాటాను నమోదు చేస్తున్నది. ఈ డాటాను పరిశీలించిన పరిశోధకులు.. అంగారక ఉపరితలం నుంచి 11.5 కిలోమీటర్ల నుంచి 20 కిలోమీటర్ల లోతు వరకు నీటి జాడలు ఉన్నట్టు భావిస్తున్నారు. ఉపరితలం నుంచి లోపలికి నీరు వెళ్లి ఇంకిపోయి ఉండొచ్చని పరిశోధకులు తెలిపారు.

# పుతిన్‌కు ఉక్రెయిన్ పెనుదెబ్బ!



- సుమీ ప్రాంతంలో ఉక్రెయిన్ యుద్ధ ట్యాంక్
- రష్యాలోని కుర్స్‌లో 1000 చ.కి.మీ. భూభాగం స్వాధీనం చేసుకున్న కీవ్ బలగాలు
- దాడులు పెరుగుతాయని పుతిన్ హెచ్చరిక

**దేస్క్, నేటిధాత్రి:** ఉక్రెయిన్‌తో గత రెండేండ్లకు పైగా సాగుతున్న యుద్ధంలో రష్యాకు ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి. రష్యాకు ఉక్రెయిన్‌ను నుంచి ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. యుద్ధం ప్రారంభంలో రష్యా సైనిక చర్య పేరుతో ఉక్రెయిన్ భూభాగంలోకి చొచ్చుకుపోయి దాడులకు పాల్పడగా .. ఇప్పుడు ఉక్రెయిన్ కూడా అదే పంథా తీసుకొన్నది. ఇటీవల రష్యా భూభాగంలోకి ఉక్రెయిన్ బలగాలు వెళ్లాయి.
కుర్స్ రీజియన్‌లో దాదాపు వెయ్యి చదరపు కిలోమీటర్ల మేర భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకొన్నామని ఉక్రెయిన్ ఆర్మీ చీఫ్ ఒలెస్కాండర్ సిర్‌స్కీ సోమవారం వెల్లడించారు. సరిహద్దును దాటి రష్యా భూభాగంలోకి చొరబడిన తర్వాత ఉక్రెయిన్ ఆర్మీ చీఫ్ ఈ మేరకు తొలిసారిగా అధికారికంగా స్పందించారు. మరోవైపు రష్యా భూభాగంలోకి తమ బలగాలు వెళ్లిన అంశాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. తాము అధీనంలోకి తీసుకొన్న భూభాగంలోని ప్రజలకు మానవతా సాయం అందించేందుకు ప్రణాళికలు వేయాలని ఆదేశించినట్టు టెలిగ్రామ్‌లో పోస్టు చేసిన వీడియో సందేశంలో తెలిపారు.

### ఇతర ప్రాంతాలకు 1.21 లక్షల మంది

రష్యా భూభాగంలోకి చొరబాటు సమయంలో కుర్స్ రీజియన్‌లో ఉక్రెయిన్ బలగాలు రసాయనాల ఆయుధాలతో కూడిన షెల్స్‌ను ప్రయోగించాయని రష్యా ప్రభుత్వ మీడియా పేర్కొన్నది. ఈ మేరకు కుర్స్ రీజియన్ గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ వెల్లడించినట్టు ఉటంకించింది. అయితే తన ఆరోపణలకు సంబంధించి స్మిర్నోవ్ వద్ద ఏమైనా ఆధారాలు ఉన్నాయా? అనే దానిపై స్పష్టత లేదని రాయిటర్స్ పేర్కొన్నది. గత ఆరు రోజుల ఉక్రెయిన్ బలగాల దాడుల్లో కుర్స్ రీజియన్‌లో 12 మంది పౌరులు మరణించారని, 1.21 లక్షల మందిని ఇతర ప్రాంతాలకు తరలించామని గవర్నర్ స్మిర్నోవ్ పేర్కొన్నారు.

### తగిన ప్రతిస్పందన ఉంటుంది..

కుర్స్ రీజియన్‌లోకి ఉక్రెయిన్ బలగాల చొరబాటుపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రంగా స్పందించారు. కీవ్‌పై మరిన్ని దాడులు ఉంటాయని హెచ్చరించారు. ఇది రష్యా స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రయత్నమని, గట్టిగా జవాబిస్తామని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ బలగాల చొరబాటును ఊహించని రష్యా.. అడ్డుకొనేందుకు ప్రయత్నిస్తున్నది. ఇంకా ముందుకు రాకుండా అడ్డుకొనేందుకు అధిక బలగాలను కుర్స్ రీజియన్‌కు తరలిస్తున్నది.

# భార్య ప్రిస్సిల్లాకు అపూర్వ కానుక ఇచ్చిన మెటా సీఈవో జుకర్‌బర్గ్

ఫేస్‌బుక్ సహ వ్యవస్థాపకుడు, మెటా సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ తన భార్య ప్రిస్సిల్లా చాను పై తనకున్న ప్రేమను వినూత్నంగా చాటుకున్నారు. ఆమెకు జీవితాంతం గుర్తుండిపోయే అపూర్వ కానుక ఇచ్చారు. రోమన్ సంప్రదాయంలో ఆమె శిల్పాన్ని చెక్కించి బహుమతిగా ఇచ్చారు. ఈ విగ్రహాన్ని ఇంటి పెరట్లో ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను జుకర్ బర్గ్ ఇన్‌స్టా వేదికగా పోస్టు పెట్టారు. తన విగ్రహం వద్ద ప్రిస్సిల్లా కాఫీ తాగుతూ ఫొటోలకు ఫోజులిచ్చారు. ప్రస్తుతం ఈ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ శిల్పాన్ని న్యూయార్క్ నగరానికి చెందిన ప్రసిద్ధ కళాకారుడు డేనియల్ అర్షమ్ రూపొందించినట్లు తెలిసింది.

కాగా, జుకర్‌బర్గ్ %-% ప్రిస్సిల్లాది ప్రేమ వివాహం అన్న విషయం తెలిసిందే. హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకుంటున్న సమయంలో ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది. ఇది కాస్తా ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్లపాటు డేటింగ్‌లో ఉన్నారు. 2012 మే 19న వివాహం చేసుకుని ఒక్కటయ్యారు. ఈ ప్రేమ జంటకు ముగ్గురు సంతానం. 2015లో మాక్సిమా చాన్ అనే అమ్మాయి జన్మించింది. ఆ తర్వాత ఆగస్టు 2017లో మరో పాప 'ఆగస్ట్' జన్మించింది. ఇక గతేడాది అంటే 2023 మార్చిలో మరో పాప అరేలియా చాన్‌కు ప్రిస్సిల్లా జన్మనిచ్చిన విషయం తెలిసిందే.



# ఈ వారమే ఇరాన్ దాడి చేయొచ్చు

### ఇజ్రాయెల్‌కు అమెరికా హెచ్చరిక

**వాషింగ్టన్, నేటిధాత్రి:**
ఇజ్రాయెల్‌పై ఈ వారంలోనే ఇరాన్ లేదా దాని అనుకూల సంస్థలు దాడికి పాల్పడవచ్చని అమెరికా పేర్కొన్నది. ఈ మేరకు వైట్‌హౌజ్ అధికార ప్రతినిధి జాన్ ఎఫ్ కిర్బీ కీలక ప్రకటన చేశారు. జూలై 31న టెహ్రాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయెల్ హనియా హత్య, లెబనాన్‌లో హెజ్బొల్లా సీనియర్ కమాండర్ ఫౌద్ షుక్రను ఇజ్రాయెల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు పెరిగిన సంగతి తెలిసిందే.తమ భూభాగంలో ఇజ్రాయెల్ సైనిక చర్యకు పాల్పడటంపై ఇరాన్ భగ్గుమంటున్నది. ఈ నేపథ్యంలో అమెరికా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ వంటి దేశాధినేతలు ఉద్రిక్తతలను చల్లార్చి, ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణకు సహకరించాలని ఇరాన్‌ను కోరినా సానుకూల స్పందన రాలేదు.

### టెల్ అవీవ్ లక్ష్యంగా హమాస్ రాకెట్ల దాడి



ఇజ్రాయెల్‌లోని ప్రధాన నగరం టెల్ అవీవ్ లక్ష్యంగా హమాస్ మంగళవారం దాడికి పాల్పడింది. రెండు ఎం90 రాకెట్లను ప్రయోగించింది. అయితే, ఒక రాకెట్ పేలుడు శబ్దం నగరంలో వినిపించిందని, ఎవరికీ గాయాలు కాలేదని స్థానిక మీడియా తెలిపింది. ఇంకో రాకెట్ మాత్రం ఇజ్రాయెల్ భూభాగంలోకి చేరుకోలేదని పేర్కొన్నది. కాగా, మంగళవారం గాజా స్ట్రిప్‌లోని దక్షిణ, మధ్య ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ వైమానికదాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 19 మంది పాలస్తీనా ప్రజలు మరణించినట్టు తెలుస్తున్నది.

# భారత సంప్రదాయ నృత్యానికి అరుదైన గౌరవం

## భరతనాట్య అరంగేట్ర ప్రదర్శనలో అదరగొట్టిన చైనా బాలిక



పదమూడేండ్ల చైనా బాలిక తన దేశంలో భరతనాట్యం అరంగేట్ర ప్రదర్శనతో అదరగొట్టి సరికొత్త చరిత్ర లిఖించింది. పొరుగు దేశంలో భారత సంప్రదాయ పురాతన కళ ప్రాచుర్యం పొందుతున్న క్రమంలో ఈ ఘటన మైలురాయిగా నిలిచింది. ప్రముఖ భరతనాట్య విద్వాంసుడు లీలా శాంసన్, భారత దౌత్యవేత్తలు, చైనా భరతనాట్య అభిమానులు సహా పలువురి ప్రముఖుల సమక్షంలో చైనా బాలిక లీ ముజి భరతనాట్యంలో తన తొలి ప్రదర్శన చేపట్టింది. చైనాలో ఇది తొలి భరతనాట్య స్నాతకోత్సవ ఘట్టంగా నమోదైంది. నృత్య కళాకారిణి తన గురువులు, నిపుణులు, అతిధుల సమక్షంలో ఇచ్చే తొలి ప్రదర్శనే అరంగేట్రం. చైనా నృత్య కళాకారిణి లీ భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. చైనాలో పూర్తిస్థాయి శిక్షణ అనంతరం ఆ దేశంలో పెర్ఫామ్ చేసిన తొలి అరంగేట్రం ఇదేనని భారత రాయబార కార్యాలయ కల్చర్ ఇన్‌చార్జ్ టీఎస్ వివేకానంద్ తెలిపారు.

# విద్యుత్ నిలువ కోసం 3000 అడుగుల ఎత్తయిన బ్యాటరీ..!



న్యూయార్క్: విద్యుత్తు నిల్వలో ఉన్న సవాళ్లను అధిగమించేందుకు ఆకాశహర్మ్యాల లాంటి బ్యాటరీలు నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇవి ప్రపంచంలోనే ఎత్తైన నిర్మాణాలుగా మారనున్నాయి. ఇందుకోసం బుర్జ్ ఖలీఫా, వన్ వరల్డ్ ట్రేడ్ వంటి నిర్మాణాలను డిజైన్ చేసిన స్కిడ్‌మోర్, ఓవింగ్స్ అండ్ మెర్రిల్(ఎస్ఓఎం), విద్యుత్తు నిల్వ సంస్థ అయిన ఎనర్జీ వాల్ట్ అనే సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ రెండు సంస్థలు కలిసి భారీ బ్యాటరీ బ్లాకులతో కూడిన ఆకాశహర్మ్యాలను నిర్మించనున్నాయి. వీటి ఎత్తు 985 అడుగుల నుంచి 3,300 అడుగుల వరకు ఉండనుంది. వీటిల్లో పునరుత్పాదక విద్యుత్తును నిల్వ చేస్తారు. విద్యుత్తు డిమాండ్ పెరిగినప్పుడు ఈ బ్యాటరీల నుంచి సరఫరా చేస్తారు. డిమాండ్ తగ్గినప్పుడు ఉత్పత్తయ్యే విద్యుత్తును వీటిల్లో నిల్వ చేస్తారు. ఎనర్జీ వాల్ట్ సంస్థ ఇప్పటికే చైనాలో 492 అడుగుల ఎత్తైన విద్యుత్తు నిల్వ వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇప్పటివరకు ప్రపంచంలో ఎత్తైన భవనంగా బుర్జ్ ఖలీఫా(2,717 అడుగులు) ఉంది.






# మృణాల్ ఠాకూర్ రిప్లైతో నిరాశలో ప్రభాస్ అభిమానులు..!

అందాల రాక్షసి ఫేం హను రాఘవపూడి సీతారామం తర్వాత ప్రభాస్ తో సినిమా చేయబోతున్నాడని తెలిసిందే. టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమం 2024 ఆగస్టు 17న హైదరాబాద్‌లో గ్రాండ్‌గా నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఇప్పటికే ఫిలిం నగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. ఇక ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించబోతున్నట్టు చాలా రోజుల నుంచి అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈ విషయంలో నెలకొన్న సస్పెన్స్‌కు సోషల్ మీడియా ద్వారా తెరదించింది మృణాల్ ఠాకూర్. ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో ప్రభాస్‌తో రొమాన్స్ చేయబోయేది నిజమేనా..? అనే విషయంపై క్లారిటీ ఇచ్చింది. ఓ నెటిజన్ కామెంట్‌కు మృణాళ్ ఠాకూర్ స్పందిస్తూ సారీ ఫౌజీ చిత్రంలో నేను భాగమవ్వడం లేదు.. అంటూ రిప్లై ఇచ్చింది. మొత్తానికి సీతారామం తర్వాత మరోసారి హనురాఘవపూడి సినిమాలో నటించడం లేదని మృణాళ్ ఠాకూర్ ఇచ్చిన ఈ సమాధానంతో నిరాశలో మునిగిపోతున్నారు ప్రభాస్ అభిమానులు. ఈ చిత్రంలో ప్రభాస్ ఒక సైనికుడి పాత్ర పోషిస్తున్నాడని ఇన్‌సైడ్ టాక్. సీతారామం, రాధేశ్యామ్ లా వింటేజ్ బ్యాక్‌డ్రాప్‌లో ఫౌజీ సాగనుందని తెలుస్తోండగా మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. ప్రభాస్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సలార్ 2, సందీప్ రెడ్డి వంగా స్పిరిట్, మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మరి బ్యాక్ టు బ్యాక్ సినిమాల మధ్యలో ఫౌజీ చిత్రానికి ఎప్పుడు టైం ఇస్తాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# మాజీ పోలీసాఫీసర్‌గా వెంకటేశ్ బ్యాక్ టు యాక్షన్



భగవంత్ కేసరి తర్వాత డైరెక్టర్ అనిల్ రావిపూడి వెంకటేశ్ తో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. 3గా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ జులైలో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయంలో వేసిన భారీ సెట్‌లో మొదలైంది. దీనికి సంబంధించిన వీడియో కూడా నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా మరో ఆసక్తికర వార్తను షేర్ చేసింది వెంకీ టీం. వెంకటేశ్ మేకప్ వేసుకొని బ్యాక్ టు యాక్షన్ మూడ్‌లోకి వచ్చేశాడు. షూటింగ్ లొకేషన్‌లో తీసిన విజువల్స్‌కు సంబంధించిన వీడియోను మేకర్స్ షేర్ చేశారు. మాజీ పోలీసాఫీసర్ ఫుల్ ఎనర్జీతో మళ్లీ డ్యూటీని మొదలుపెట్టాడు. వెంకీమామ %వాఎజ%58 సెట్స్‌లో జాయిన్ అయ్యాడు. ఈ ట్రయాంగులర్ క్రైం ఎంటర్‌టైనర్ షూటింగ్ పొల్లాచ్చిలో జెడ్‌స్పీడ్‌లో కొనసాగుతుందంటూ అనిల్ రావిపూడి టీం షేర్ చేసిన వీడియో ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తోంది. ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేశ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని 2025 సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్టు చిత్రయూనిట్ ప్రకటించింది. ఈ మూవీలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, ప్రముఖ తమిళ నటుడు వీటీవీ గణేశ్‌కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే దిల్ రాజు, వెంకీ, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని నమోదు చేశాయి. తాజాగా మరోసారి శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ సినిమాపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# అన్యాయాన్ని సహించని సూర్య




'సుదర్శన్ థియేటర్‌కు నాకు చాలా స్పెషల్. మీ అందరితో కలిసి ట్రైలర్ చూడటం ఆనందంగా ఉంది. ఈ నెల 29న థియేటర్లలో మనందరం పండగ జరుపుకుందాం' అన్నారు హీరో నాని. ఆయన నటించిన తాజా చిత్రం 'సరిపోదా శనివారం' ఈ నెల 29న ప్రేక్షకుల ముందుకురానుంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని డీవీవీ దానయ్య, కల్యాణ్ దాసరి నిర్మించారు. మంగళవారం హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్ సుదర్శన్ థియేటర్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఇందులో అన్యాయాన్ని సహించని యువకుడు సూర్య పాత్రలో నాని, క్రూరమైన పోలీస్ అధికారి దయానంద్ క్యారెక్టర్‌లో ఎస్‌జే సూర్య కనిపించారు. వీరిద్దరి మధ్య జరిగే ఇంటెన్స్‌వార్‌తో ట్రైలర్ ఆద్యంతం ఆసక్తిగా సాగింది. కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్..సూర్యతో ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. ఈ సినిమా యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా అందరిని ఆకట్టుకుంటుందని నాని పేర్కొన్నారు. పవర్‌ఫుల్ కంటెంట్‌తో సినిమాను తెరకెక్కించామని ఎస్‌జే సూర్య తెలిపారు. సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలుస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత డీవీవీ దానయ్య అన్నారు. ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతాన్నందించారు.

# సినిమా స్థాయిని పెంచింది సౌత్ సినిమానే

'బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, జవాన్ సినిమాలు భారతీయ సినిమాను మరో స్థాయిలో నిలబెట్టాయి. ఈ మూడూ దక్షిణ భారతానికి చెందిన దర్శకులు తీసిన సినిమాలే కావడం విశేషం. భారీ బడ్జెట్ సినిమాను రూపొందించడంలో దక్షిణాది పరిశ్రమ ఎప్పుడూ ముందే ఉంది' అని షారుక్‌ఖాన్ అన్నారు. స్విట్జర్లాండ్‌లో జరిగిన 77వ లోకార్నో ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక 'పార్డో అల్లా కెరియారా' అవార్డును షారుక్ అందుకున్న సందర్భంగా అక్కడి మీడియాతో షారుక్ ఆసక్తికరంగా మాట్లాడారు. భారతీయ సినిమాలో సౌత్ సినిమా నిజంగా ప్రత్యేకం. భారతీయ సినిమా స్థాయిని పెంచిన సూపర్‌స్టార్లు సౌత్ నుంచి చాలామంది వచ్చారు. దక్షిణాది సినీరంగంలో ప్రతిభావంతులకు కొదవలేదు. అక్కడివారితో కలిసి నేనూ పని చేశాను. మణిరత్నం సార్ దర్శకత్వంలో 'దిల్‌సే'లో నటించాను. ఇక అంతకు మించి నటుడిగా నాకేం కావాలి. సౌత్ టెక్నీషియన్స్‌తో కలిసి పని చేయడానికి ఇప్పటికీ ఆసక్తిగా ఉన్నాను' అని తెలిపారు షారుక్‌ఖాన్.



# ట్రైబల్ మ్యూజిక్‌ను పరిశీలించా



"తంగలాన్' ఇండియానా జోన్స్ తరహా సినిమా. ట్రైబల్ నేపథ్యంలో స్వాతంత్ర్యానికి పూర్వం జరిగే కథ ఇది. ఈ సినిమా కోసం ఆస్ట్రేలియన్, ఆఫ్రికన్ ట్రైబ్స్ సృష్టించిన సంగీతాన్ని అధ్యయనం చేశా' అన్నారు సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్. ఆయన స్వరాలను సమకూర్చిన తాజా చిత్రం 'తంగలాన్' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. విక్రమ్ హీరోగా పా.రంజిత్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కింది. ఈ సందర్భంగా మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్‌కుమార్ మాట్లాడుతూ 'ఈ తరహా సినిమాకు ఆధునిక సంగీతం సెట్ కాదు. కథానే పథ్యానికి అనుగుణంగా మ్యూజిక్ చేశా. రీరికార్డింగ్‌కు 50 రోజులు పట్టింది. దర్శకుడు పా.రంజిత్ విజన్‌కు అనుగుణంగా సంగీతాన్ని అందించా. ఈ కథలో ప్రేమ, కుట్ర, పోరాటం వంటి అన్ని ఎమోషన్స్ ఉంటాయి' అన్నారు. మ్యాజికల్ రియలిజం స్క్రీన్‌ప్లేతో పా.రంజిత్ ఈ సినిమాను రూపొందించారని, హీరో విక్రమ్ ఈ పాత్ర కోసం తనని తాను తీర్చిదిద్దుకున్న విధానం అబ్బురపరుస్తుందని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా దానిపైనే ఆధారపడటం సరికాదని, అవసరం మేరకు ఉపయోగించే విషయంలో అవగాహన ఉండాలని జీవీ ప్రకాష్‌కుమార్ పేర్కొన్నారు. ప్రస్తుతం తెలుగులో లక్కీ భాస్కర్, రాబిన్‌హుడ్ చిత్రాలకు సంగీతాన్నందిస్తున్నానని, దిల్‌రాజు, వైజయంతీ సంస్థలో సినిమాలు చేయాల్సి ఉందని ఆయన వెల్లడించారు.

# మెగాస్టార్ ఫ్యాన్స్‌కు నిరాశ

మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆల్ టైం బ్లాక్ బస్టర్ ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేస్తున్నట్లు వైజయంతి మూవీస్ ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా రీ రిలీజ్ వాయిదా పడనున్నట్లు తెలుస్తుంది. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో గుర్తుండిపోయే చిత్రాలలో ఇంద్ర ఒకటి. అప్పటివరకు ఫ్యాక్షన్ సినిమాలు బాస్‌కి సెట్ కావు.. మాస్ కామెడీ సినిమాలకే మాత్రమే సెట్ అవుతాయి అన్న నోళ్లని ఈ సినిమాతో మూయించాడు మెగాస్టార్. దర్శకుడు బి.గోపాల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాను వైజయంతి మూవీస్ బ్యానర్‌పై అశ్వనీదత్ నిర్మించగా చిన్ని కృష్ణ కథను రాశాడు. 2002 జూలై 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దాదాపు ఆ రోజుల్లోనే రూ.55 కోట్ల షేర్ వసూలు చేసింది. అయితే ఈ సినిమా రీసెంట్‌గా 22 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆగష్టు 22న ఇంద్ర సినిమాను రీ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా ఈ చిత్రం రీ రిలీజ్ వాయిదా పడబోతున్నట్లు తెలుస్తుంది. ఎందుకంటే ఈ సినిమాకు వారం ముందు నాలుగు సినిమాలు థియేటర్లలో విడుదల కాబోతున్నాయి. ఇందులో మూడు (మిస్టర్ బచ్చన్, తంగలాన్, డబుల్ ఇస్మార్ట్) పెద్ద సినిమాలు ఉన్నాయి. దీంతో ఈ సినిమా విడుదలైన వారం రోజులకే రీ రిలీజ్ ఉండడంతో ఇంద్ర ఎఫెక్ట్ ఈ సినిమాలపై ఉంటుందని ముఖ్యంగా కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని మేకర్స్ ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇంద్రలో సోనాలి బింద్రే, ఆర్తి అగర్వాల్ హీరోయిన్స్ గా నటించగా.. ప్రకాశ్ రాజ్ కీలక పాత్రలో నటించాడు. వైజయంతి మూవీస్ బ్యానర్ పై అశ్వనీదత్ ఈ సినిమాను నిర్మించాడు.




# ఆ క్యారెక్టర్ వద్దనుకున్నా!

ప్రభాస్ హీరోగా నాగ్‌అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద సంచలన వసూళ్లతో జాతీయస్థాయిలో రికార్డులు సృష్టించిన విషయం తెలిసిందే. ఈ సినిమాలో పలువురు అగ్ర తారలు అతిథి పాత్రల్లో కనిపించి అభిమానుల్ని అలరించారు. కథానాయిక కీర్తిసురేష్‌కు సైతం 'కల్కి'లో ఓ పాత్రను పోషించే అవకాశం వచ్చిందట. అయితే అనివార్యకారణాల వల్ల ఆ ఆఫర్‌ను తిరస్కరించిందట. ఈ విషయాన్ని కీర్తి సురేష్ ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో వెల్లడించింది. నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్‌పై ఉన్న గౌరవం, దర్శకుడు నాగ్‌అశ్విన్ పట్ల ఉన్న అభిమానంతో ఎలాగైనా ఈ ప్రెస్టేజియస్ ప్రాజెక్ట్‌లో భాగం కావాలని కోరుకుందట. దాంతో సినిమాలో ప్రభాస్ ఉపయోగించిన కారు బుజ్జికి వాయిస్ ఓవర్ అందించే అవకాశాన్ని కీర్తి సురేష్‌కు ఇచ్చారు. బుజ్జి పాత్రకు కీర్తి సురేష్ చెప్పిన తెలుగు డబ్బింగ్ అందరిని ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ భామ నటించిన తమిళ చిత్రం 'రఘు తాత' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# అబద్ధాలు రాయొద్దు ప్లీజ్!



'నేను ఏకాకిని కాదు. నాకు ఓ కుటుంబం ఉంది. నాపై తప్పుడు సమాచారం రాస్తే అది నా కుటుంబం మొత్తాన్ని బాధిస్తుంది. పైగా దాని దుష్ప్రభావాలు మేమంతా అనుభవించాలి. దయచేసి అబద్ధాలు రాయొద్దు ప్లీజ్.' అంటూ ఆవేదన వ్యక్తం చేసింది అందాలభామ కృతి సనన్. యూకేకు చెందిన కబీర్ బహియాతో కృతి డేటింగ్‌లో ఉన్నదంటూ, పైగా అతను కృతి కంటే పదేండ్లు చిన్నవాడంటూ వస్తున్న వార్తలపై కృతి స్పందించింది. సోషల్ మీడియా వచ్చాక ఎలాంటి వార్త అయినా క్షణాల్లో జనాల్లోకి వెళ్లిపోతున్నది. అవి నిజాలైతే పర్లేదు. అబద్ధాలను వండి వారుస్తున్నారు. వాటినే నిజమని భావించి ఎంతోమంది నాకు మెసేజ్‌లు చేస్తున్నారు. అబద్ధాలపై స్పందించాలంటే చిరాగ్గా ఉంది. '34ఏళ్ల కృతి తన కంటే పదేండ్లు చిన్న వ్యక్తితో డేటింగ్' అని హెడ్డింగులు పెట్టేసి రాస్తున్నారు. దీనిపై ఆన్‌లైన్‌లో ఎవరికి నచ్చినట్టు వాళ్లు కామెంట్స్ చేసేస్తున్నారు. ఇది ఓ ట్రెండ్ అయిపోయింది. అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచడం, అవతలివారిపై గాలి వార్తలు రాయడం.. రెండూ ఒకటి కాదు. అది గ్రహించండి' అంటూ వాపోయింది కృతి సనన్.

